RNI. APTEL/2008/25441,POSTAL NO. G/RNP/TS/MBN-03/2021-2023





# సత్యవార్త

SATYAVARTHA TELUGU DAILY

మహబూబ్‌నగర్ మంగళవారం,ఆగస్టు11,2026 సంపుటి : 18 సంచిక : 191 పేజీలు 8 వెల 2/-


## తెలంగాణలో 60 లక్షల ఓట్లు ఔట్..?



హైదరాబాద్, ఆగస్టు 10: తెలంగాణలో సర్ పక్రియ ముగుస్తున్న వేళ కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. ఈ రోజు (సోమవారం)తో సర్ ప్రక్రియ ముగియనుంది. హైదరాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోనే దాదాపు 43 లక్షల వరకు ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. ఓట్ల తొలిగింపు విధానం పైనా ఎన్నికల సంఘం స్పష్టత ఇస్తోంది. ఓటర్ల అభిప్రాయం తెలుసుకున్న తరువాతనే నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. ఈ ఓట్ల తొలిగింపు పొలిటికల్ పార్టీల్లో కొత్త టెన్షన్ కు కారణమవుతోంది. తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ ఈ రోజుతో ముగియనుంది. ఇప్పటి వరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించకపోవడంతో సుమారు 74 లక్షల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇందులో ఒక్క హైదరాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోనే దాదాపు 43 లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ - మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డైంది. అత్యధిక డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. దాదాపు 40లక్షల మంది ఓటర్ల జాబితాల్లోని చిరునామాల్లో అందుబాటులో లేరని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ా×=లో తదుపరి ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న ముసాయిదా ప్రకటన ముసాయిదా విడుదల తరువాత పేరు జాబితాలో లేకపోతే అర్హులైన ఓటర్లు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు. కాబట్టి ప్రస్తుతం 74 లక్షల ఓట్లు గల్లంతయ్యాయనే నిర్ధారణ సరి కాదంటున్నారు. ముసాయిదా విడుదల తరువాత జాబితాల లోని వారికి నోటీసులు జారీ చేయనున్నారు. అదే విధంగా పేరు లేకపోయినా, కొత్తగా నమెదు చేసుకోవాలను కొనే వారికి ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పిస్తోంది. వారు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెబుతున్నారు. కాగా.. ఇప్పుడు ఈ ఓట్ల తొలిగింపు వ్యవహారం పైన రాజకీయ పార్టీల్లో టెన్షన్ మొదలైంది. సర్ పక్రియ తొలి నుంచి పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ప్రతీ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించాలని క్షేత్ర స్థాయి నేతలకు సూచించాయి.

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా పరిశీలనలో లేదు

### కృష్ణా జలాల వివాదమే కీలక అడ్డంకి
### డిపిఆర్ ను తెలంగాణ ప్రభుత్వానికి తిరిగి పంపిన కేంద్రం



న్యూఢిల్లీ: తెలంగాణకు కీలకమైన పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదాపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించే ప్రతిపాదన తమ పరిశీలనలో లేదని రాజ్యసభలో కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. మరోవైపు కృష్ణా జలాల వినియోగం, అంతర్రాష్ట్ర అంశాలు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ పరిధిలో ఉండటంతో ఈ వ్యవహారం న్యాయ విచారణలో ఉందని కేంద్రం తెలిపింది. తెలంగాణకు కీలకమైన పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదాపై కేంద్ర ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. పాలమూరు--రంగారెడ్డికి జాతీయ ప్రాజెక్టు హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర జలశక్తి శాఖ సోమవారం స్పష్టం చేసింది. రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌధరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ ప్రాధాన్యత కలిగినవి, అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ జల అంశాలతో ముడిపడినవి, గణనీయమైన సాగునీటి సామర్థ్యాన్ని సృష్టించే లేదా పునరుద్ధరించే భారీ సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ ప్రాజెక్టుల మార్గదర్శకాల ప్రకారం జాతీయ ప్రాజెక్టు హోదా పరిశీలిస్తామని కేంద్రం తెలిపింది. అయితే, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించే అంశం భారత ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టంగా పేర్కొంది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఎంత సాగునీటి సామర్థ్యం ఏర్పడుతుంది, కరువు నివారణకు ఎంత ప్రయోజనం కలుగుతుంది, తాగునీటి ప్రయోజనాలు ఏమిటి, ప్రాజెక్టుకు ఎంత కేంద్ర ఆర్థిక సహాయం అందించవచ్చని రేణుకా చౌదరి ప్రశ్నించినప్పటికీ, ఈ అంశాలపై నిర్దిష్టమైన వివరాలు, కేంద్ర సహాయం మొత్తాన్ని కేంద్రం తన సమాధానంలో వెల్లడించలేదు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కేంద్ర జల సంఘం కు అందిందని కేంద్రం తెలిపింది. అయితే ఈ ప్రాజెక్టులో కృష్ణా నదీ జలాల వినియోగంతో పాటు అంతర్రాష్ట్ర అంశాలు ముడిపడి ఉన్నాయని పేర్కొంది. ఈ అంశాలు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ పరిధిలో ఉండటంతో వ్యవహారం ప్రస్తుతం న్యాయ విచారణలో ఉందని వెల్లడించింది. ఈ కారణంగా ప్రస్తుత దశలో అవసరమైన టెక్నో--ఎకనామిక్ అప్రైజల్ నిర్వహించలేమని స్పష్టం చేసింది. ప్రాజెక్టు ద్వారా ఉద్దేశించిన ప్రయోజనాలు సాధించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచిస్తూ పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెలంగాణ ప్రభుత్వానికి తిరిగి పంపినట్లు కేంద్రం తెలిపింది. సాధారణంగా కేంద్ర ఆర్థిక సహాయం కోసం ఒక సాగునీటి ప్రాజెక్టును పరిశీలించాలంటే ముందుగా జఔజ సాంకేతిక పరిశీలన, ఆ తర్వాత జలవనరుల శాఖ అడ్వైజరీ కమిటీ ద్వారా టెక్నో--ఎకనామిక్ అప్రైజల్ పూర్తి కావడం తప్పనిసరని వివరించింది.

## విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యలపై చర్చకు సిద్ధం



న్యూఢిల్లీ: దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, వారిపై పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. విద్యార్థుల ఉద్యమానికి సంబంధించిన ప్రతి అంశంపైనా చర్చించేందుకు కేంద్రం సిద్ధమేనని ఆయన ఇవాళ (సోమవారం) తెలిపారు. అయితే, సభా కార్యక్రమాలను అడ్డుకునేలా విపక్షాలు హంగామా చేయకూడదని స్పష్టం చేశారు. 'విద్యార్థుల ఉద్యమం, దానికి సంబంధించిన పరిణామాలపై పూర్తి స్థాయి, సవివరమైన చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే చర్చ జరుగుతున్నప్పుడు, హోంమంత్రి లేదా ప్రభుత్వం సమాధానం ఇస్తున్న సమయంలో విపక్షాలు సభలో అంతరాయం కలిగించకూడదు. హోంమంత్రి ఇచ్చే సమాధానాన్ని వారు వినాలి' అని రిజిజు పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనల సందర్భంగా ఢిల్లీలో పెల్లెట్ గన్స్, బిహార్‌లోని సివాన్‌లో ఏకే-47 వినియోగంపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓ జాతీయ పత్రికలో రాసిన వ్యాసం నేపథ్యంలో కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలపై హోంమంత్రి అమిత్ షా ఇప్పటివరకు ఎలాంటి విచారణకు ఆదేశించలేదని, కనీసం ప్రకటన కూడా చేయలేదని ఆ వ్యాసంలో రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యార్థులపై జరిగిన దాడిని హోంమంత్రి సమర్థిస్తున్నారనే విషయాన్ని ఆయన మౌనం స్పష్టం చేస్తోందని ఆరోపించారు.

## కోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదు



హైదరాబాద్, ఆగస్టు 10: హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసార్ హాట్ కామెంట్స్ చేశారు. ఈరోజు(సోమవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. కోర్ట్‌ను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణయాగం చేస్తే.. తాము రాష్ట్రంలో కాంగ్రెస్ కొట్టుకుపోవాలని వాయు యాగం చేస్తామన్నారు.

## మనుషులకు 'ఆధార్' లాగే.. భూములకూ 'భూధార్': మంత్రి పొంగులేటి



హనుమకొండ, ఆగస్టు 10: జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కోటి మందికిపైగా స్మార్ట్ రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాం




సంగారెడ్డి, ఆగస్టు 10: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు(సోమవారం) తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయమన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. సభని 50 వేల మందితో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉధృతం

### నిరసనకారులపై పోలీసుల లాఠీఛార్జ్



రాంచీ: జార్ఖండ్‌లోని రాంచీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉధృతమైంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీక్‌లపై చర్యలు తీసుకోవాలంటూ జేపీఎస్?సీ, జేఎస్ఎస్‌సీ అభ్యర్థులు, విద్యార్థులు ఇవాళ (సోమవారం) అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో గందరగోళం నెలకొంది. నిరసనకారులను చెదకొట్టేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు లాఠీఛార్జ్ కూడా చేశారు. కాగా, ఈ నిరసనల్లో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వేలాది మంది రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాంచీకి చేరుకున్నారు. అసెంబ్లీ వైపు కదులుతున్న విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఆందోళనకారులు వాటిని దాటుకుంటూ ముందుకు సాగారు. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించారు. వాటర్ కేనన్లతో నీళ్లు చిమ్ముతుండగా.. కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. మరోవైపు, లాఠీఛార్జ్ చేయగా పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసుల చర్యలను లెక్కచేయని కొందరు విద్యార్థులు బారికేడ్లపైకి ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అవకతవకలపై విద్యార్థులు మండిపడుతున్నారు. పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడంతో పాటు తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని పట్టుబడుతున్నారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చల్లో స్పష్టమైన పరిష్కారం కనిపించలేదు.

# బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



సత్యవార్త ప్రతినిధి జగిత్యాల హర్ ఘర్ తిరంగా యాత్ర లో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేసి వారి భక్తిని చాటాలన్నారు ప్రగతి పత్ యాత్ర వికాసి త్ భారత్ సంకల్ప్ ఎన్ డి ఏ ప్రభుత్వంలో కేంద్రంలో 12 ఏళ్ల పాలన పూజ చేసుకున్న సందర్భంగా మోడీ ప్రభుత్వ విజయాలు సంక్షేమ పథకాలు మౌలిక వస్తువుల కల్పనను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి భారీ ఎత్తున ప్రగతి యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు కేంద్ర బడ్జెట్ ప్రచార అభియాన్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలను దాని వల్ల సామాన్యులకు కలిగే ప్రయోజనాలను ప్రతి కార్యకర్త గ్రామీణ స్థాయి వరకు వివరించాలని చేరవేయాలని అన్నారు నశా ముక్త్ యువ అభియాన్ యువతను వ్యసనాలకు దూరం చేసి దేశ నిర్మాణంలో భాగస్వాములు చేయడానికి నశాము ఫర్ వికాస్ భారత సంకల్ అభియాన్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ధర్మపురి పట్టణంలోని స్థానిక శివాజీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వివేకానంద పటేల్ విగ్రహం గాంధీ నంది విగ్రహాల నుండి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్ నాయకులు పల్లెర్ల సురేందర్ కలకోట రాజు తిరుమాందాస్ సత్యనారాయణ సూరజ్ కో డిగంటి కిరణ్ పాత నాగరాజు సుంకు మధుసూదన్ ఠాగూర్ రాకేష్ అప్పం శ్రీనివాస్ సోమిశెట్టి శివ సాయి మామిడిపల్లి రంజిత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# గుడి పూజారి ఆత్మహత్య కుటుంబ సమస్యల వల్లనేనా





**సత్య వార్త.మక్తల్ .**

మక్తల్ పట్టణంలో ఓ గుడిలో పూజారిగా విధులు నిర్వహిస్తున్న ఆ గుడిలోనే రూమ్లో నివాసముంటూ సౌరబ్ మిశ్రా(23) ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మక్తల్ లోఉన్న గుడికి పూజారిగా నాలుగు రోజుల కిందటనే వచ్చినట్టుగా సమాచారం . ఉరి వేసుకోకుంటున్నసమయంలో చెవిలో ఇయర్ ఫోన్స్ పెట్టుకొని మాట్లాడుతూనే ఆత్మహత్య చేసుకున్నాడు. తను చనిపోయాక వివరాలను పప్పా కు తెలియపర చాల్సిందిగా తన మిత్రునికి వాట్సప్ మెసేజ్ పంపి నట్టుగా సమాచారం.విషయం తెలుసుకున్న మొక్కలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాని పోస్టుమార్టంకి మక్తల్ సివిల్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నామని అయితే ఈ విషయాన్ని మృతుడి బంధువులకు తెలుపర్చినట్లు పోలీసుల సమాచారం. తెలిసిన వివరాల ప్రకారం మృతుడు ఉత్తరప్రదేశ్ లోని వారణాసి (కాశి) దగ్గరలో ఉన్న ఓ పల్లెటూరు గ్రామాన్ని చెందిన వ్యక్తి అని మక్తల్ పట్టణంలో ఓ గుడిలో అర్చకుడు కావాలని మండలంలోని వల్లభాపురం లో ఉన్న ఈయన మిత్రుడు ఉపేందర్ సమాచారం ఇచ్చి పిలిపించుకున్నాడని గత నాలుగు రోజుల్లో గా వల్లభాపురం దత్తాత్రేయ స్వామి ఆశ్రమం లోనే నివాసం ఉండి నాలుగు రోజుల కిందటనే మక్తల్ పట్టణంలోని గుడికి పూజారిగా విధుల్లో చేరినట్టుగా సమాచారం .అయితే మృతునికి పెళ్లి కాలేదని కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల వల్లనే ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని ఉపేందర్ అంటున్నారు.

# ఎం ల్ ఏ ఆదేశాల మేరకు 35 డివిజన్ లో అభివృద్ధి పనులు మేయర్ మహంకాళి స్వామి

**( సత్యవార్త- రామగుండం, ఆగస్టు,10)**



35 డివిజన్ సప్తగిరి కాలనీ , రాజ్య లక్ష్మీ కాలనీలలో దశలవారీగా అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి గారు అన్నారు. సోమవారం 35 వ డివిజన్ రాజ్య లక్ష్మీ కాలనీలో రూ. 7.00 కోట్ల స్పెషల్ ఫండ్ ప్యాకేజీ పనుల్లో భాగంగా రూ 8.00 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన సి సి రోడ్డు నిర్మాణపనులను స్థానిక కార్పొరేటర్ జంగపల్లి రమాదేవి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ ఏ రాజ్ ఠాకూర్ తాను గెలిచిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం రాజ్యలక్ష్మి కాలనీ, సప్తగిరి కాలనీ వర్షా కాలంలో ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువ నిర్మించడం జరిగిందని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీ కావడంతో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపై పారేదని అన్నారు. ప్రస్తుతం డ్రైనేజి నిర్మాణశీ పూర్తయిందని ఎం ఎల్ ఏ ఆదేశాల మేరకు రూ 50.00 లక్షల అంచనా వ్యయంతో రాజ్యాలక్ష్మి కాలనీ లో రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఇటీవల తాను డివిజన్ లో వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టి సమస్యలు గుర్తించామని ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## బోనాల జాతర కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌కు ఆహ్వానం



**సత్యవార్త ప్రతినిధి జగిత్యాలజగిత్యాల, ఆగస్టు 10:**

జగిత్యాల పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లక్ష్మణ్ కి వారి నివాసంలో సోమవారం రోజున తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ మరియు కళాకారుల బృందం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ మరియు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బోనాల జాతర పండుగ కార్యక్రమానికి అడువాల జ్యోతి లక్ష్మణ్ కు ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కళాకారుల బృందం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాల జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆహ్వానాన్ని స్వీకరించి కళాకారుల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను కాపాడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్, కళాకారుల బృందం సభ్యులు పాల్గొన్నారు.

## కల్వరాల గ్రామానికి చెందిన సర్దార్ మియాని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు ఆగష్టు 10 సత్యవార్త ప్రతినిధి**

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ లో కల్వరాల గ్రామానికి చెందిన సర్దార్ మియా ఇటీవల సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సర్దార్ మియా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. వారు త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి విశ్వరూపం రాజశేఖర్ సాయినాధ్ ఎల్లారెడ్డి వడ్డె రమేష్ సాయిరెడ్డి సంబురాము వేణు మూర్తి అఖిల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యువతకు పోలీసు ఉద్యోగ అవకాశాలు వినియోగించుకోండి

### -ఉచిత కోచింగ్ తోపాటు వసతి సౌకర్యం కూడా కనిపిస్తారు...

### -ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి....

**(సత్య వార్త బ్యూరో ఎస్ రామచంద్రయ్య)**

**కొల్లాపూర్/ : (ఎస్ వి న్యూస్ )ఆగస్టు 10...**

పోలీసు యూనిఫాం ధరించాలని కొన్ని లక్షల మంది యువత కల.. అన్నిరకాల అర్హతలున్నా పేదరికం, ఆర్థిక ఇబ్బందులతో సరైన శిక్షణ, మార్గదర్శనం లేక ఎంతోమంది సంబంధిత కొలువులకు అడుగు దూరంలో ఆగిపోతుంటారు.. అలాంటి వారి కోసం పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ మంచి అవకాశం కల్పిస్తోందని ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలియజేస్తున్నారు. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థులకు ఉచిత శిక్షణ తోపాటు వసతి సౌకర్యం కల్పించాలని నిర్ణయిం చింది. 300 మంది అభ్యర్థులకు ప్రత్యక్షంగా.. మరో 300 మందికి ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇచ్చేం దుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. లయన్స్ క్లబ్, రాంకీ గ్రూప్ సహకారంతో ఈ ఉచిత శిక్షణ నిర్వ హిస్తున్నట్లు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీకుమారి తెలిపారు. అర్హతలు: ఆగస్టు 16న అర్హత పరీక్ష ఉ ంటుంది. రాష్ట్రంలోని ఏ జిల్లాకు చెందిన అభ్యర్థులైనా అర్హత పరీక్ష రాయొచ్చు. డిగ్రీ అర్హత ఉండాలి. కాని స్టేబుల్ శిక్షణ తీసుకోవాలన్నా డిగ్రీ అర్హత ఉండాలి. అర్హత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబరు 15 నుంచి శిక్షణ మొదలవుతుంది. పరీక్షా కేంద్రాలు: ఆసక్తి గల అభ్యర్థులు 95424 33427 హైదరాబాద్, వరంగల్, నల్గొండ, కరీంనగర్, సంగారెడ్డి, రామాయంపేట, బోధన్, వనపర్తి, నిర్మల్ లోని కేంద్రాల్లో అర్హత పరీక్ష నిర్వహిస్తారు.

“ 300 మందికి ఉచిత శిక్షణకు దరఖాస్తులు



= పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు

ఎస్సై మెయిన్స్ ముగిసే దాదాపు 12 నెలల వరకూ ఇది కొనసాగుతుంది. ఒకవేళ మెయిన్స్ పరీక్ష ఆలస్యమైనా అప్పటివరకూ శిక్షణ ఇస్తారు. తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం లో క్యాంప్... శిక్షణలో వసతులివీ..: 300 మంది ఎంపికైన అభ్యర్థులకు ఈ అవకాశం...నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం గ్రామంలోని పీసీఎఫ్ క్యాంపస్లో శిక్షణ ఇస్తారు. వసతి, ఆహారం, శిక్షణలో ధరించే దుస్తులుఉచితం. ౣ పేరొందిన శిక్షణ సంస్థ అధ్యాపకులు ఇక్కడ బోధిస్తారు. దేహదారుఢ్య శిక్షణ ఉంటుంది. ౣ రోజువారీగా పరీక్షలతో పాటు, స్టడీ మెటీరియల్ను అభ్యర్థులకు ఉచితంగా అందజేస్తారు. ౣ ఆన్లైన్ కోర్సుకు ఎంపికైన 300 మంది అభ్యర్థులకు జూమ్ ద్వారా తర గతులు నిర్వహిస్తారు.

# ‘పాలమూరు’కు జాతీయ హోదా లేనట్లే

### -జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే ప్రతిపాదన పరిశీలనలో లేదు

### -కృష్ణా జలాల వివాదం నేపథ్యంలో టెక్నో--ఎకనమిక్ అప్రైజల్‌కు అవకాశం లేదన్న కేంద్రం

### -సమగ్ర డీపీఆర్ సమర్పించాలని తెలంగాణకు సూచన.. ఆర్థిక సాయంపై హామీ ఇవ్వని కేంద్రం



**సత్యవార్త నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా దక్కే అవకాశాలు ప్రస్తుతానికి లేనట్లే కనిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో లేదని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యురాలు రేణుకా చౌదరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

కృష్ణా జలాలపై న్యాయ వివాదమే ప్రధాన కారణం

కృష్ణా నదీ జలాల వినియోగానికి సంబంధించిన అంశం న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై టెక్నో--ఎకనమిక్ అప్రైజల్ చేపట్టే పరిస్థితి లేదని కేంద్రం వెల్లడించింది. జలాల కేటాయింపు, వినియోగంపై స్పష్టత వచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి అంశాలను పరిశీలించే అవకాశం ఉంటుందని కేంద్రం సమాధానం స్పష్టం చేస్తోంది.

సమగ్ర డీపీఆర్ ఇవ్వాలని తెలంగాణకు సూచన

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర జలశక్తి శాఖ కోరినట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు వ్యయం, నీటి అవసరాలు, ఆయకట్టు, ప్రయోజనాలు, సాంకేతిక అంశాలతో కూడిన పూర్తి సమాచారాన్ని కేంద్రానికి అందించాల్సి ఉంది.

ఆర్థిక సాయంపై స్పష్టత కరవు

ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించే అంశంపైనా కేంద్ర మంత్రి ఎలాంటి హామీ ఇవ్వలేదు. జాతీయ హోదా కల్పనకు సంబంధించి ప్రతిపాదనే పరిశీలనలో లేదని స్పష్టం చేయడంతో పాటు, ప్రాజెక్టుకు కేంద్ర నిధుల కేటాయింపుపై కూడా స్పష్టమైన ప్రకటన చేయలేదు.

రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి నిరాశ

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం చాలాకాలంగా కేంద్రాన్ని కోరుతోంది. కరువు ప్రభావిత ఉమ్మడి పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడంతో పాటు తాగునీటి అవసరాలు తీర్చడంలో ఈ పథకం కీలకమని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది. అయితే తాజాగా కేంద్రం ఇచ్చిన సమాధానంతో జాతీయ హోదాపై ఆశలు మరోసారి నీరుగారినట్లయింది. కృష్ణా జలాల వివాదం పరిష్కారం, సమగ్ర డీపీఆర్ సమర్పణ, సాంకేతిక--ఆర్థిక పరిశీలన వంటి అంశాలపై ముందడుగు పడితేనే ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర స్థాయిలో తదుపరి చర్యలు ఉ ండే అవకాశం కనిపిస్తోంది. దీంతో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ప్రతి పాఠశాలలోనూ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియం ఉండాలి

## -- పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డి

**సత్యవార్త బ్యూరో (ఎస్ రామచంద్రయ్య)**

కొల్లాపూర్/మేరీస్ ప్లెయిన్స్, న్యూ జెర్సీ,( ఎస్ వి న్యూస్ )ఆగస్ట్, 10: విద్యార్థులు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మ్యూజియాలను సందర్శించడం వల్ల, వారిలో కళాత్మక వస్తువుల పట్ల మక్కువ పెరగటంతో పాటు కొత్త ఆవిష్కరణకు దారితీస్తుందని, పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి అన్నారు. స్థానిక లైబ్రరీ మరియు స్టిక్లీ మ్యూజియం నిర్వాహకుల సమన్వయం మేరకు ఆయన ఆదివారం నాడు న్యూజెర్సీ మోరిస్ ప్లెయిన్స్, స్టేట్ రూట్ 10, క్రాఫ్ట్మన్ లోని దీ స్టిక్లీ మ్యూజియాన్ని సందర్శించారు. జర్మన్ మూలాలు గల, అమెరికా నివాసి, డిజైనర్, వాస్తు శిల్పి, కళాత్మక ఫర్నిచర్ రూపశిల్పి, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఉద్యమ అధికార ప్రతినిధిగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన గుస్తావ్ స్టిక్లీ 1898- 1917 మధ్య రూపొందించిన కళాత్మక వస్తువుల ప్రదర్శనశాల, పర్యావరణహిత కళారూపాలకు, ఆయన ప్రతిభకు అద్దం పడుతున్నాయని శివనాగిరెడ్డి తెలిపారు. ప్రదర్శనశాలతో పాటు తన నివాసంగా కూడా ఉపయోగించిన రెండంతస్తుల భవనంలోని ప్రతిగదీ ఆయన ఆలోచనలకు ప్రతిరూపాలని, అపురూపమైన వారసత్వ కట్టడాన్ని స్థానిక లైబ్రరీ ద్వారా విద్యార్థులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తున్నారని, నిపుణులైన గైడ్లు వారికి అవగాహన కల్పించడమే కాక, కళాత్మక వస్తువుల తయారీకి ప్రోత్సహించటం ఆకట్టుకుందని శివనాగిరెడ్డి చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పాఠశాలల్లోనూ విధిగా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియాలను ఏర్పాటు చేసి, స్థానిక కళాకృతులు ప్రదర్శించి, కళాకారులతో శిక్షణనిస్తే, విద్యార్థుల్లో సృజనాత్మక పెరగడమే కాక, మరుగున పడిపోతున్న తెలుగు



కళాకృతులకు జీవనాన్ని ఇచ్చినట్లు అవుతుందని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రులకు, విద్యారంగ స్వచ్ఛంద సంస్థలకు శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులకు కళాత్మక తయారీ మరియు ప్రదర్శనలో శిక్షణ నిచ్చే తీరుపై మ్యూజియం నిర్వాహకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక నిపుణులు వెంకట్ బాపతు, విద్యార్థులు సిద్ధార్థ , సితార, ఇంకా విదేశీ కళాభిమానులు పాల్గొన్నారు.

# సత్యవార్త
## సంపాదకీయం
మంగళవారం,ఆగస్టు11,2026

## ఎఫ్ సీఆర్ ఏ సవరణ బిల్లులో బిగ్ ట్విస్ట్

భారతదేశంలో చట్టాలు రూపొందించడం, వాటిపై చర్చించడం పార్లమెంటు, రాజకీయ పార్టీల నేతల పరిధిలోనిదే. అభ్యంతరాలు ఉంటే అవి సభల్లోనే వ్యక్తం కావాలి. దీనికి విరుద్ధంగా విదేశీ నేతలు స్పందించడం అంతర్గత వ్యవహారాల్లో జోక్యంగా పరిగణించబడుతుంది. ఇటీవల ఎఫ్‌సీఆర్‌ఏ సంబంధిత బిల్లు విషయంలో ఇదే సూత్రాన్ని భారత్ స్పష్టం చేసింది.ఈ బిల్లు విదేశీ నిధుల రాకపోకలపై నియంత్రణను మరింత కఠినం చేసే దిశగా ఉంది. సంస్థలు నిధుల మూలాలు, ఖర్చుల వివరాలు స్పష్టంగా నివేదించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఆస్తులు జప్తు చేసే అధికారం కేంద్రానికి ఉంటుంది. దీని ద్వారా అంతర్గత భద్రతకు ముప్పు కలిగించే శక్తులపై నియంత్రణ సాధ్యమవుతుందని ప్రభుత్వ వైపు నుంచి వాదన ఉంది. రాజకీయ చర్చలు ఈ అంశం చుట్టూనే తిరగనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ఈ బిల్లు ఆమోదంపై దృఢంగా ఉన్నారని సూచనలు వస్తున్నాయిఈ ప్రక్రియపై అమెరికా సెనేటర్ రైలీ మూర్ వ్యతిరేకత వ్యక్తం చేశారు. భారత్‌లో క్రైస్తవులు సెయింట్ థామస్ కాలం నుంచి ఉన్నారని, వేల సంవత్సరాల చరిత్ర ఉందని చెబుతూ, ఎఫ్‌సీఆర్‌ఏ ద్వారా వారిని నియంత్రించాలని ప్రయత్నం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నంగా కనిపించాయి. అయితే అమెరికాలోనే అమలులో ఉన్న ఇలాంటి నియంత్రణల గురించి ఆయన ప్రస్తావించలేదు. భారత్ నుంచి అమెరికాలోని ఇస్కాన్ వంటి సంస్థలకు నిధులు వెళ్తే అవి అమెరికా నిబంధనలకు లోబడి లెక్కలు చూపాల్సి ఉంటుంది. ఇదే తరహా జవాబుదారీతనం భారత్‌లోనూ అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లు వస్తోంది.విదేశీ వ్యాఖ్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందించారు. ఇది పూర్తిగా భారత అంతర్గత వ్యవహారమని, బయటివారు స్పందించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇలాంటి స్పష్టత అమెరికాకు అసౌకర్యం కలిగించవచ్చు. యూరప్ నేతలు కూడా ఇలాంటి సందర్భాల్లో సాధారణంగా జాగ్రత్తగా ఉంటారు. అయినా భారత్ తన సార్వభౌమత్వాన్ని నొక్కి చెప్పింది. రైలీ మూర్ ట్రంప్‌కు సన్నిహితుడని, ఆయన ద్వారా సందేశం వస్తున్నట్లు కొందరు అంచనా వేస్తున్నా, అధికారికంగా ఇది ఒక సెనేటర్ వ్యక్తిగత అభిప్రాయంగానే చూడాలి.ప్రతి దేశం తన భద్రత, నిధుల పారదర్శకత కోసం చట్టాలు తీసుకురావడం సహజం. వివాదాస్పద విదేశీ విరాళాల (నియంత్రణ) సవరణ బిల్లు?2026పై కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టత ఇచ్చింది. ఈ బిల్లును గత కాలానికి (రెట్రోస్పెక్టివ్‌గా) వర్తింపజేయబోమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చినట్లు మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా వెల్లడించారు. మిజోరం చర్చి నాయకుల ప్రతినిధి బృందంతో కలిసి అమిత్ షాను కలిసిన అనంతరం ఆయన ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. ఈ బిల్లును ఆగస్టు 12న పార్లమెంట్‌లో చర్చించి ఆమోదానికి తీసుకురానున్నట్లు హోంమంత్రి వెల్లడించినట్లు చెప్పారు.ప్రతిపాదిత ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు విదేశీ నిధులు స్వీకరించే స్వచ్ఛంద సంస్థలపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ రద్దు అయిన, గడువు ముగిసిన లేదా స్వచ్ఛందంగా వదులుకున్న సంస్థలకు చెందిన విదేశీ నిధులు, వాటితో కొనుగోలు చేసిన ఆస్తులను ప్రభుత్వం నియమించే ప్రత్యేక అధికార సంస్థ ఆధీనంలోకి తీసుకునే విధంగా కొత్త నిబంధనలు తీసుకురావాలని బిల్లు ప్రతిపాదిస్తోంది.అయితే ఈ చట్టాన్ని గతానికి వర్తింపజేస్తే నిజాయితీగా పనిచేస్తున్న సంస్థలు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా, మిజోరం కోహ్రాన్ హ్రుయితు కమిటీ, మిజోరం చర్చిల మండలి ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పరిపాలనా లేదా సాంకేతిక లోపాల కారణంగా స్వచ్ఛంద సంస్థలు శిక్షార్హులుగా మారే అవకాశం ఉందని పేర్కొంటూ, ఈ చట్టాన్ని భావి కాలానికి మాత్రమే వర్తింపజేయాలని కేంద్రాన్ని కోరారు. దీనిపై స్పందించిన అమిత్ షా, బిల్లు గతానికి వర్తించదని హామీ ఇచ్చినట్లు లాల్దుహోమా తెలిపారు.ఇదే సమయంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కొనసాగుతున్న ప్రతిష్టంభనను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను వేగవంతం చేసింది. కీలకమైన మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుతో పాటు ఇతర చట్టాలపై చర్చ జరిగేలా ప్రతిపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో ఫోన్‌లో మాట్లాడి సహకారం కోరారు. గత పది రోజుల్లో పలుమార్లు ఇరు నేతల మధ్య చర్చలు జరిగినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.కాంగ్రెస్ మాత్రం కీలక బిల్లులపై ముందుగా అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. అయితే దీనిపై కేంద్రం ఇప్పటివరకు స్పష్టమైన హామీ ఇవ్వలేదు. మరోవైపు 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రభుత్వం ఏకాభిప్రాయం సాధించే ప్రయత్నాలు చేస్తోంది. అలాగే 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచే డీలిమిటేషన్ ప్రతిపాదనపైనా రాజకీయ పార్టీలతో చర్చలు కొనసాగుతున్నాయి. ఈ కీలక బిల్లులపై ఆగస్టు 12న జరిగే పార్లమెంట్ చర్చ దేశ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అమెరికా తన భూభాగంలో విదేశీ నిధులపై నియంత్రణలు పెట్టుకుంటే, భారత్‌లోనూ అదే హక్కు ఉంది. ఒకవైపు స్వేచ్ఛ, మత స్వాతంత్ర్యం గురించి మాట్లాడుతూ, మరోవైపు మరొక దేశం యొక్క నియంత్రణ చర్యలను లక్ష్యంగా చేసుకోవడం ద్వంద్వ ప్రమాణాలను సూచిస్తుంది. ఎఫ్‌సీఆర్‌ఏ కేవలం ఒక మతాన్ని లక్ష్యం చేసుకోవడం కాదు.. అన్ని సంస్థలకు వర్తించే సాధారణ నిబంధనలు. అంతర్గత శత్రువులు లేదా అపారదర్శక నిధుల మార్గాలను అడ్డుకోవడమే దీని ముఖ్య ఉద్దేశం.మొత్తంగా చూస్తే, ఈ వివాదం భారత్ తన స్వాతంత్ర్యాన్ని, చట్టపరమైన సార్వభౌమత్వాన్ని ఎలా కాపాడుకుంటుందో చూపిస్తోంది. విదేశీ అభిప్రాయాలు ఉండవచ్చు, కానీ నిర్ణయాలు భారత ప్రజలు, వారి ప్రతినిధులు తీసుకోవాలి. ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు ఆమోదం పొందితే నిధుల పారదర్శకత పెరుగుతుంది.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి విజ్ఞప్తికి స్పందించిన సీఎం,వనపర్తి, పెబ్బేరు సివరేజ్ (మురుగునీటి నిర్వహణ ప్రాజెక్టులకు) రూ.29.20 కోట్లు మంజూరు,వనపర్తికి రూ.20 కోట్లు. పెబ్బేరుకు రూ.9.20 కోట్లు,ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డికి,జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహకు,జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి




**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఆగస్టు 10)**
వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలలో (సివరేజ్) మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఆధునికీకరించేందుకు రూ.29.20 కోట్లతో సివరేజ్ ప్రాజెక్టులకు ప్రభుత్వం మంజూరు ఇచ్చింది.త్వరలోనే ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా సివరేజ్ ప్రాజెక్టు చేపట్టాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి తక్షణమే సంబంధిత అధికారులతో చర్యలు తీసుకుని ప్రాజెక్టులకు ఆమోదం కల్పించారు.స్వచ్ఛ భారత్ మిషన్ ( ఎస్ బి ఎం ) 2.0 కింద, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ ఎ ఎం ) విధానంలో గా కాంట్రాక్ట్ సిస్టమ్ ద్వారా చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో వనపర్తి మున్సిపాలిటీకి రూ.20 కోట్లు, పెబ్బేరు మున్సిపాలిటీకి రూ.9.20 కోట్లు కేటాయించారు.ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాల్లో ఇళ్ల నుంచి, వాణిజ్య సముదాయాల నుంచి వెలువడే మురుగునీటిని శాస్త్రీయంగా సేకరించి, సివరేజ్ వ్యవస్థ ద్వారా తరలించి, శుద్ధి చేసి సురక్షితంగా నిర్వహించే సదుపాయాలు అభివృద్ధి చెందనున్నాయన్నారు.తద్వారా పట్టణ పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, వనపర్తి నియోజకవర్గంలో పట్టణాభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి....

**(సత్యవార్త బ్యూరో ఎస్ రామచంద్రయ్య)**
**కొల్లాపూర్, (ఎస్ వి న్యూస్) ఆగస్టు 10,**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని నాణ్యతగా చేయాలని కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు.
కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము పెంట్ల వెల్లి మండల పరిధిలోని జట్ట పోలు గ్రామం లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులకు గతం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ప్రస్తుతం నిర్మాణపు పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం రోజు సందర్శించి పరిశీలించారు.కొల్లాపూర్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు సందర్భంగా కొల్లాపూర్ లో వేడుకలు నిర్వహించి రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించారు ఈ రక్తదాన శిబిరంలో మాజీ సర్పంచ్ యన్మన్ బెట్ల మేకల నాగరాజు తో పాటు పలువురు కౌన్సిలర్లు నాయకులు యువకులు రక్తదానం చేశారు అంతకుముందుకు కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో ఇందిరాగాంధీ అభిమాన సంఘం కాంగ్రెస్ సీనియర్ నేత రంగినేని జగదీశ్వర్ ఆధ్వర్యంలో జైలు బారా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను కూడా రంగినేని జగదీశ్వర్ నిర్వహించారు కొల్లాపూర్ పట్టణంలో పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ నేతలు నాయకులు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు యువకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసీలు కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు-



## మెడికో డాక్టర్ ప్రియాంక అంతిమయాత్ర






**అయిజ ఆగస్టు 10 (సత్య వార్త )**
అయిజ మండలం ఏక్లాస్‌పురం గ్రామానికి చెందిన డాక్టర్ ప్రియాంక ఏపి రాజమండ్రిలో హత్యకు గురైన ఘటనకు నిరసనగా, ఈరోజు సాయంత్రం 4 గంటలకు అయిజ పట్టణం నుండి ఏక్లాస్‌పురం గ్రామం వరకు ప్రియాంక మృతదేహంతో అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.మెడికో ప్రియాంక పోస్టుమార్టం అనంతరం అయిజ పట్టణానికి చేరుకున్న పార్థివ దేహం..అయిజ లో పెద్ద ఎత్తున అంతిమయాత్ర ర్యాలీ పాల్గొన్న కుటుంబ సభ్యులు.. బంధుమిత్రులు.. అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్..

## ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
### -కలెక్టరేట్, పైలాన్ పనులపై మంత్రి సీతక్క పరిశీలన

**సత్య వార్త ములుగు జిల్లా, ఆగస్టు 10:**
నూతన సమీకృత కలెక్టరేట్ భవనం, ఘట్టమ్మ వద్ద నిర్మిస్తున్న పైలాన్ పనులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైలాన్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టరేట్ ప్రాంగణంలోని పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పరిశుభ్రత తదితర సౌకర్యాలపై కూడా మంత్రి ఆరా తీశారు. సందర్శకులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులకు



సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



**సత్యవార్త ప్రతినిధి, నిజామాబాద్:**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా గోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

## కనుమరుగైన కూలీల బొడ్డెమ్మలు
### --అధిక కూలీలకై కూలీల పరుగులు



**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఆగస్టు 10)**
నాడు వరి నాటు వేసే కూలీలంతా కూడా రైతులిఇచ్చే డబ్బులతో ఆనందంగా ఒకపక్క వరి నాటే మడిలో బొడ్డేమ్మలను కొడుతూ మరోపక్క వరి నాటుతూ చేసిన కష్టాన్ని మరిచిపోయేవారు.నేటి కూలీలంతా కూడా ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తారు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గ్రామాలను వదిలి ఇతర గ్రామాలకు వలస వెళ్లడం వంటివి చోటుచేసుకున్నాయి.దీంతో దీనిని గమనిస్తున్న రైతులంతా కూడా నాటి కూలీలు కొట్టే బొడ్డెమ్మలు సంతోష సమయాలు కూడా మాయమయ్యాయంటూ వారు అనుకోవడం విశేషం.వరి నాటెందుకు ఉదయం వచ్చే కూలీలకు రైతులంతా కూడా అంబలి మజ్జిగ తాపుతూ వరి నాటించుకొంటూ సాయంత్రం అయ్యేసరికి ఒక్కొక్క కూలికి సీసా కల్లు,గుగ్గిళ్ళు తాగి తినిపించేవారు. దీంతో కూలీలంతా ఎంతో ఆనందపడుతూ పాటలు పాడుతూ తిరిగి ఇంటికి సంతోషంగా చేరుకునేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో అవన్నీ కూడా కనుమరుగైపోవడం, ఎవరు ఎంత కూలిస్తారు,ఏ గ్రామాలకు వెళ్తే ఎంత కూలీ లభిస్తుందనే ఆలోచన తప్ప ఆటపాటలన్నీ మాయమైపోయాయని రైతులు అనుకోవడం విశేషం.ప్రస్తుత పరిస్థితుల్లో నాట్లు వేసేందుకు కూలీలకు కూళ్ళు దొరకడం లేదు. చెరువులలో నీళ్లు లేకపోవడంతో చెరువుల కింద వరి సాగు చేసే రైతులందరూ కూడా ఎవరు సాగు చేయకపోవడంతో కూలీలకు ఏమాత్రం కూలీ పని లభించడం లేదు.కాగా కొంత మంది రైతులు బోరు బావుల దగ్గర వరి నాటు వేయడం వంటివి సంఘటనలు చోటు చేసుకొన్నాయి.దీంతో కూలీలంతా తీవ్ర నిరుత్సాహంతో ఉంటూ చెరువులకు నీళ్లు ఎప్పుడు వస్తాయి,కూలి పని దొరికి తాము ఎప్పుడు వెళ్లి నాటు వేయాలంటూ వేచి చూడడం వంటి సంఘటన చోటుచేసుకున్నాయి

## ఏం గుండె శర్మ నీది --నీ గుండె పదికలాల పాటు బతకాలి, మొసలి ముందు కూర్చొని పూజారి పూజలా,కృష్ణ నది తీరంలో ఆశ్చర్యకర ఘటన



**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఆగస్టు 10)**
మొసలిని చూస్తేనే భయం,చూడడానికి వళ్ళు పులకరించే విదంగా వుండే మొసలి ముందు కూర్చొని ఏకంగా పూజలు చేయడం పుష్కర ఘాట్ పురోహితుడు అనిల్ శర్మకే దక్కిందంటూ ఏ గుండె అనిల్ శర్మ నీ గుండె పది కాలాల పాటు బతకాలంటూ భక్తులు అనడం గమనార్హం.జోగులాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి కృష్ణా నది పుష్కర ఘాట్ వద్ద ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నదిలో ఉండాల్సిన మొసలి ఏకంగా పుష్కర ఘాట్ సమీపానికి రావడం భయాందోళనకు గురిచేసింది.పుష్కర ఘాట్ కు వచ్చిన వారు మొసలిని చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలు అందరిని ఆశ్చర్యానికి గురిచేశాయి. ఆదివారం, వరుస సెలవులు కావడంతో బీచుపల్లి కృష్ణా నది పుష్కర ఘాట్ కు సందర్శకులు, భక్తులు భారీగా తరలివచ్చారు. నది ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని పక్కనే కృష్ణమ్మ పరవళ్లను తిలకిస్తున్నారు. అయితే ఇంతలోనే ఓ అనుకోని అతిథిలా ఓ మొసలి నదిలో నుంచి పుష్కర్ ఘాట్ కు వచ్చింది. అది చూసిన కొంతమంది ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అక్కడి నుంచి నేరుగా ఓ భవనంలోకి వచ్చింది. విషయం తెలుసుకున్న పుష్కర ఘాట్ పురోహితుడు అనిల్ శర్మ అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. మొసలి ముందు కూర్చొని మంత్రాలు జపిస్తూ పూజలు చేయడం ప్రారంభించాడు.కుంకుమ, పసుపు, పుష్పాలతో అభిషేకం చేశాడు. మొసలి వరుణ దేవుడి వాహనమని అనిల్ శర్మ తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడి, పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు ఆయన తెలిపారు.

# కర్రెగుట్ట అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ.. మావోయిస్టుల పునరావాసానికి పూర్తి సహకారం: డీజీపీ సీవీ ఆనంద్







**సత్యవార్త ములుగు జిల్లా ఆగస్టు 10:**

కర్రెగుట్ట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో గత కొంతకాలంగా చేపడుతున్న చర్యల ఫలితంగా మావోయిస్టు సీనియర్ నాయకత్వం నుంచి సెంట్రల్ కమిటీ సభ్యుల వరకు అనేక మంది స్వచ్ఛందంగా లొంగిపోయారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వివిధ స్థాయిల్లో ఉన్న క్యాడర్, దళ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు కూడా ఆయుధాలతో సహా ప్రభుత్వానికి లొంగిపోయినట్లు ఆయన వివరించారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని డీజీపీ తెలిపారు. గతంలో ప్రకటించిన రివార్డు మొత్తాలను వారికి అందించడంతో పాటు, రివార్డు లేని వారికి కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణం, వ్యవసాయం చేసుకునేందుకు అవసరమైన భూమి, ఇతర పునరావాస సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వరంగల్ జిల్లాలో గత మూడు దశాబ్దాలుగా మావోయిస్టు హింస కారణంగా ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబాలను పరామర్శించి, వారి అవసరాలను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

**కర్రెగుట్టలో జాతీయ జెండా ఆవిష్కరణ**

కర్రెగుట్ట ప్రాంతానికి తొలిసారిగా పోలీస్ శాఖతో పాటు జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ డీఎఫ్ఓ, సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్, ఎస్ఐబీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లినట్లు డీజీపీ తెలిపారు. అక్కడ జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించినట్లు చెప్పారు. కర్రెగుట్టలో నిర్వహించిన ఈ కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ఈ ప్రాంతంలో ఇకపై అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగబోతున్నాయనే విషయానికి ఇది ఒక ప్రతీక అని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

**విద్య, వైద్యం, రహదారులు, ఉపాధిపై ప్రత్యేక దృష్టి**

కర్రెగుట్ట పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు దశాబ్దాలుగా సరైన అభివృద్ధికి నోచుకోలేదని డీజీపీ తెలిపారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, విద్యా సదుపాయాలు, వైద్య సేవలు వంటి ప్రాథమిక అవసరాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని చెప్పారు. ఇకపై ఈ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, రహదారులు, ఉపాధి తదితర మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుందని డీజీపీ వెల్లడించారు. కర్రెగుట్ట ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కర్రెగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల (ఖీోదీం) వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని కూడా కలుసుకున్నట్లు సీవీ ఆనంద్ తెలిపారు.

**లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసంపై సమీక్ష**

కర్రెగుట్ట పర్యటన అనంతరం గులుగులో ఇటీవల లొంగిపోయిన సెంట్రల్ కమిటీ సభ్యులు, ప్రొవిన్షియల్ కమిటీ సభ్యులు, ఇతర సభ్యులను కలుసుకోనున్నట్లు డీజీపీ తెలిపారు. వారు ప్రస్తుతం ఎలా ఉన్నారు, సాధారణ జనజీవనంలో కలిసిపోవడానికి ఇంకా ఎలాంటి సహాయం అవసరం, ఉపాధికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను తెలుసుకోనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ కార్డులను వారికి అందజేయడంతో పాటు, అమలు చేస్తున్న పునరావాస కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని సమీక్షించనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

**మావోయిస్టు సమస్య పునరావృతం కాకుండా చర్యలు**

మావోయిస్టు సమస్య మళ్లీ పునరావృతం కాకుండా, లొంగిపోయిన వారు పూర్తిస్థాయిలో సాధారణ జనజీవనంలో కలిసిపోయేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అదేవిధంగా కర్రెగుట్ట ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# "శతశాతం"తో విద్యలో విప్లవం -- వంద స్కూల్లకు విస్తరణ : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## -ఎమ్మెల్యే యెన్నం విద్యా యజ్ఞ రూప శిల్పి: వందేమాతరం ఫౌండర్ రవీందర్



**సత్య వార్త మహబూబ్ నగర్**

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా " శతశాతం " కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచి సంకల్పంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం నేడు జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటి ఖండాంతర స్థాయిలో గుర్తింపు పొందడం, ఆట ( అమెరికా తెలుగు అసోసియేషన్) వారి కమ్యూనిటీ సర్వీస్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఇది ఒక్కరి విజయం కాదని, సమిష్టి కృషి ఫలితమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని లాభాపేక్ష లేకుండా చేపట్టిన ఈ "శతశాతం" కార్యక్రమానికి సమాజంలోని అనేక మంది స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషమని పేర్కొన్నారు. తన సొంత నిధులతో, విద్యాశాఖ సహకారంతో ఎంపిక చేసిన వందమంది విద్యా వాలంటీర్లకు మూడు రోజులపాటు సమగ్ర శిక్షణ అందించినట్లు తెలిపారు. వాలంటీర్ల బాధ్యతలు, విద్యా వ్యవస్థతో మమేకమవడం, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సహకారం అందించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సబ్జెక్ట్ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్లుగా తీసుకురావడంతో పాటు, సైకాలజిస్టుల సహకారంతో పిల్లల మనోభావాలను అర్థం చేసుకునే విధంగా శిక్షణ అందించినట్లు వెల్లడించారు. మూడు రోజుల శిక్షణ అనంతరం వాలంటీర్లు తమకు కేటాయించిన పాఠశాలల్లో "శతశాతం" కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. గత ఏడాది 30 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించినట్లు చెప్పారు. పాస్ అవుతారా లేదా అనుకున్న విద్యార్థులు ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించడం, 500కు పైగా మార్కులు పొందడం, 16 మండలాల్లో 16 మంది టాపర్లను అందించడం ఈ కార్యక్రమ విజయాన్ని సూచిస్తుందని ఆయన వివరించారు. ఈ విజయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది కార్యక్రమాన్ని 100 పాఠశాలలకు విస్తరించినట్లు తెలిపారు. ఈ శతశాతం కార్యక్రమం ద్వారా దాదాపు 16 వేల మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వందేమాతరం ఫౌండేషన్, విద్యాశాఖ అధికారులు, డీఈఓ, ఇతర అధికారులు, ముఖ్యంగా ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న నేపథ్యంలో విద్యా వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, గత అనుభవంతో ఇది స్పష్టమైందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అందరూ ఒక టీమ్‌గా కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. లాభాపేక్ష లేకుండా పిల్లల భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతమవుతుందనే నమ్మకం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ రేపటి తరం బాగుకోసం పరితపించే ఇలాంటి నాయకుడు రాష్ట్రంలోనే కాదు దేశంలోనే లేరని, తల్లిదండ్రుల బాధ్యత ను తాను తీసుకుని అన్నీ తానై విద్యార్థుల భవిష్యత్తు కోసం తపిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యా యజ్ఞ రూపశిల్పి అని ఆయన అన్నారు. వారితో కలిసి శత శాతం కార్యక్రమంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నియోజకవర్గంలో విద్యావ్యవస్థను బాగు చేయడానికి తన భుజస్కంధాలపై వేసుకొన్నారని ఆయన చెప్పారు. అనంతరం శిక్షణ తరగతులను నిర్వహించిన రీసోర్స్ పర్సన్ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయ కర్త రవీందర్ రెడ్డి, పిఆర్టీయు అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్, నాయకులు సుధాకర్ రెడ్డి, బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి....



సత్యవార్త, గద్వాల :ఆగస్టు 10 :

గద్వాల పట్టణంలోని బీజేపీ నాయకురాలు డికె. అరుణ బంగ్లా లో ప్రతి ఇంటిపై బీజేపీ జెండా ఎగరవేయాలని జాతీయ బిజెపి నాయకులకు పట్టణ మండల అధ్యక్షులకు జాతీయ జెండా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ మాట్లాడుతూదేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేసి, ప్రతి ఇంటిపై తిరంగాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు కోరారు. జాతీయ జెండా మన దేశ గౌరవానికి ప్రతీక అని, తిరంగాను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు అనిల్ ,కౌన్సిలర్ చంద్ర శేఖర్ మరియు బిజెపి సీనియర్ నాయకులు తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



**సత్య వార్త మహబూబ్ నగర్**

ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న నేపథ్యంలో, వారి సేవలను గుర్తించిన ఆట (అమెరికా తెలుగు అసోసియేషన్) సంస్థ ప్రతిష్టాత్మకమైన 'కమ్యూనిటీ సర్వీస్ అవార్డు'ను అమెరికా వేదికగా ఆయనకు ప్రదానం చేసింది. ప్రజాసేవకు కట్టుబడి అహర్నిశలు పనిచేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎమ్మెల్యే కి ఈ అవార్డు లభించడం ప్రత్యేకంగా నిలిచింది. అవార్డు అందుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన అనంతరం, మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సమాజ సేవలో ఎమ్మెల్యే గారు చూపుతున్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం, ముఖ్యంగా విద్యాభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని నాయకులు కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, కార్పొరేటర్లు తాహెర్, ప్రశాంత్, ఫక్ను, షబ్బీర్ అహ్మద్, ఎంపి ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, యాదగిరి గౌడ్, మజ్జీద్, పాతూరి రమేష్, రాధ గోవర్ధన్, భాను చందర్, మోసిన్, నాయకులు మైత్రి యాదయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, బొట్టు శ్రీను, చెన్నయ్య, జాజి మొగ్గ నర్సింహులు, రాషెద్ ఖాన్, ఏర్పుల నాగరాజు, వర్ధ రవి, తులసి రాం బండి మల్లేష్, అబ్దుల్ హక్, ఖాజా పాషా, తెలుగు గూడెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో కార్మిక, రైతు సంఘాల రాస్తారోకో

## -ఆందోళనకారుల అరెస్ట్.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు




**సత్య వార్త ములుగు జిల్లా, ఆగస్టు 10:**

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి మజీద్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి జాతీయ రహదారి-163పై బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళనకారులు నినాదాలు చేయడంతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్సై రచన ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఆందోళన విరమించాలని సూచించినప్పటికీ నిరసనకారులు కొనసాగించారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిరెడ్డి సాంబశివ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ గఫూర్ మాట్లాడుతూ కార్మిక చట్టాల్లో మార్పులు, రైతు సమస్యలు, కనీస మద్దతు ధర, ఉపాధి హామీ, విద్యుత్ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. కార్మికులు, రైతుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. నీలాదేవి, సీఐటీయూ నాయకులు అల్వాల ఐలయ్య, మహేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్, రవిగౌడ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్, అంగన్వాడీ, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వామపక్షాల రాస్తారోకో విజయవంతమైన - జైల్ భరో.నాయకుల అరెస్టు



**సత్య వార్త.మక్తల్.**

కార్మిక, రైతు, కూలీల సంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మక్తల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌక్ లో సోమవారం గంటపాటు రాస్తారో నిర్వహించారు. ఇరువైపులా వాహనాలు నిలిచి పోగా ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. అఃతకుముందు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి వామపక్షాల అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు ర్యాలీగా ప్రదర్శనతో అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి రోడ్డు పై బయిటాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఏ సలీం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూరు.ఆంజనేయులు, భగవంతు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సిఐటియు జిల్లా నాయకుడు భరత్. టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో విద్యార్థి సంఘాల నాయకులు బి భాస్కర్, మహేందర్ మాట్లాడుతూ మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు .ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 26 వేలఅమలు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ వంటి సామాజిక భద్రత .కార్మికులను కట్టు బానిసత్వానికి నెట్టి నాలుగు కార్మిక కోడ్ లు వెంటనే రద్దు చేయాలన డిమాండ్ చేశారు. మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి. ఆశా వర్కర్స్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# మక్తల్ లో యువ సమ్మేళనం . ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ముఖ్య వక్తగా రాక సుధాకర్



**సత్య వార్త.మక్తల్.**

పట్టణంలో బుధవారం జరిగే ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో యువ సమ్మేళనం నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు వక్త ప్రొఫెసర్ ముఖ్య వక్తగా రాక సుధాకర్ పాల్గోంటున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలు యువత దేశాన్ని నడిపించేవారు యువత వారిని సన్మార్గంలో పెట్టి అభివృద్ధికి దిశగా వారిని మార్గదర్శం చేయడాని తెలుగు రాష్ట్రాల్లో యువ సమ్మేళనం నిర్వహిస్తు న్నట్టుగా యువ సమ్మేళన సమితి అధ్యక్షులు వన్నవాడ శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వ పాలనలో దేశం అభివృద్ధి వైపు దూసుకెల్లడంతో ప్రపంచ దేశాలకు ఆశ్చర్య పరిచిందని యువతతో దేశంలో అలజనులు సృష్టించాలని కొన్ని దుష్టశక్తులు యువతను రెచ్చగొట్టి పెడతొవను పెడుతున్నారని. వారికి పది సంవత్సరాల కిందట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశ అభివృద్ధిలో యువత పాల్గొనాలని ఇచ్చిన పిలుపుకు స్పందించి ఎన్నో కొత్త ప్రయోగాలు సృష్టించారని దేశ అభివృద్ధిలో యువత పాల్గొంటున్నదని. అభివృద్ధిని సహించలేని కొన్ని దేశాలు దేశంలోని యువతను చెడు మార్గం వైపు పయనించేలా సామాజిక మద్యా మాలో యువతను పాల్గొనాలని వారితో అరాచక పనులు చేయిస్తున్న పట్ల జాగ్రత్తగా ఉండాలని వారి భవిష్యత్తు నేరంలో పడకుండా తెలుగు రాష్ట్రాల్లో యువ సమ్మేళన నిర్వహిస్తున్నట్టుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పీకే నరసింహ, మహేష్ సాగర్, కురవలింగం, నరేందర్, బ్యాటరీ రాజు, మంజునాథ్, రాజా గౌడ్, అంజన్ ప్రసాద్, కల్లూరి అంజి, నాగరాజ్, కోల్పూర్ రాము మేస్త్రి, రాహుల్, నరేష్ పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

## -12 మంది అదుపులోకి వాహనాలు నగదు కోడిపందాల కత్తులు స్వాధీనం



**సత్యవార్త కామారెడ్డి**

సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమనపల్లి గ్రామ శివారులో గల ఇటుక బట్టి ప్రాంగణంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు సిసిఎస్ కామారెడ్డి వారి సహకారంతో సదాశివ నగర్ పోలీసులు దాడి నిర్వహించారు ఈ సందర్భంగా ఈ దాడిలో కోడి పందాలు నిర్వహిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి 9 ద్విచక్ర వాహనాలు మూడు కార్లు 11 మొబైల్ ఫోన్లు 45 వేల 50 నగదు 65 కోడిపందాల కత్తులను స్వాధీనం చేసుకున్నారు ఈ ఘటనపై సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు చట్టవిరుద్ధంగా కోడిపందాలు జూదం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు సిస్తం చేశారు ప్రజలు ఇలాంటి చెత్త విరుద్ధ కార్యకర్తలకు దూరంగా ఉండాలని ఎక్కడైనా ఇలాంటి కార్యకర్తలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందజేయాలని సూచించారు అందించిన వారి సమాచారం గొప్పెంగా ఉంచుతామని పోలీసుల తెలిపారు

# మళ్లీ జలజగడం



**హైదరాబాద్, ఆగస్టు 10,**తెలంగాణలో ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే సెంటిమెంట్ రగులుతోంది. ప్రధానంగా "నీటి సెంటిమెంట్" తో ప్రతిపక్ష బీఆర్ఎస్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నిస్తుంది. తెలంగాణకు దక్కాల్సిన నీటిని ఏపీకి తరలిస్తున్నారని, గోదావరి, కృష్ణా నదీ జలాలపై రగడ మొదలయింది. తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్ కు తాకట్టు పెడుతున్నారంటూ గులాబీ పార్టీ కాంగ్రెస్ పై మండి పడుతుంది. తన గురువు చంద్రబాబు కోసం గోదావరి, కృష్ణా నీటిని తెలంగాణకు దక్కకుండా ఏపీకి తరలించుకు పోతున్నా మౌనంగా ఉంటున్నారని ఆరోపణలను గుప్పిస్తుంది. దీనికి కాంగ్రెస్ పార్టీ ఘాటుగా కౌంటర్ ఇస్తుంది.తెలంగాణ చరిత్ర తెలంగాణ రాజకీయాల్లో 'నీళ్లు' అనేది కేవలం వనరు మాత్రమే కాదు, ఉద్యమ పునాది నుంచి బలమైన భావోద్వేగ సెంటిమెంట్. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో "నీళ్లు, నిధులు, నియామకాలు" నినాదంలో నీళ్లే ప్రథమ స్థానంలో నిలిచాయి. సమైక్య రాష్ట్రంలో ప్రాజెక్టుల విషయంలో జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ రాజకీయ పార్టీలు ఎప్పుడూ ప్రజలను ఏకం చేస్తుంటాయి. తెలంగాణ ఉద్యమం వచ్చిందే నీళ్లు, నిధులు, నియామకాలు. సెంటిమెంట్ మానంగా దక్కాల్సిన కృష్ణా, గోదావరి జలాలు పాలకుల నిర్లక్ష్యంతో సీమాంధ్రకు తరలిపోయాయనే ఆవేదన తెలంగాణ సమాజంలో ఉండేది. తాగు, సాగునీరు అందక ఎండిన భూములు, వలసల నేపథ్యమే తెలంగాణ రాజకీయ అస్తిత్వానికి ప్రధాన ప్రాతిపదికగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా నీటి హక్కుల రక్షణే ప్రధాన అజెండాగా సాగుతోంది. గోదావరి, కృష్ణా నదీ జలాల కేటాయింపులు, బోర్డుల సమావేశాల అజెండాలు రాష్ట్రంలో తరచూ తీవ్ర రాజకీయ రగడకు దారితీస్తున్నాయి.పక్క రాష్ట్రాల ప్రాజెక్టుల విస్తరణ లేదా కొత్త ప్రతిపాదనలు పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుల విషయంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమదే నీటి హక్కుల పరిరక్షణ అంటుంటే, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ తదితర ప్రతిపక్షాలు సెంటిమెంట్ అస్త్రం ప్రయోగిస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల ప్రారంభాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే కీలక శక్తిగా ఉంటాయి.నీటి కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందనే చిన్న సంకేతం కూడా తెలంగాణలో వెంటనే బలమైన రాజకీయ వ్యతిరేకతను, సెంటిమెంట్‌ను రగిలిస్తుంది. మరి ఈ సెంటిమెంట్ ఎప్పటి వరకూ కొనసాగిస్తారో.. ఎవరు అధిగమించి అధికారాన్ని చేపడతారో చూడాల్సి ఉంది.

# బీజేపీతో మళ్లీ పొత్తుకు శిరోమణి అకాలీదళ్ పార్టీ ప్రయత్నాలు



**ఏప్రిల్‌లో పశ్చిమ** బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్రంలోని మోదీ సర్కారు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటుచేసి, నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చింది. అయితే, ఈ రాజ్యాంగ సవరణ బిల్లు మూడింట రెండొంతుల మెజార్టీ సాధించలేక వీగిపోయింది. దీంతో మరోసారి ఈ బిల్లును తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మద్దతు కూడగట్టి, ఎలాగైనా గట్టెక్కించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే బిల్లుకు తాజాగా ఎస్ఏడీ మద్దతు ప్రకటించింది.బీజేపీ, అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తుందనే ఊహాగానాల నడుమ కేంద్రంలోని మోదీ సర్కారు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు పంజాబ్‌కు చెందిన ప్రాంతీయ పార్టీ శిరోమణి అకాలీదళ్ బహిరంగంగా మద్దతు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ భేటీ అయిన మర్నాడే ఈ ప్రకటన వెలువడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. అకాలీదళ్.. బీజేపీ కూటమి ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని ఈ నిర్ణయం స్పష్టమైన సంకేతాన్ని ఇస్తోంది.కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రణాళికను సమర్థిస్తూ.. దేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలని బాదల్ శనివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో స్థానాలను సమానంగా 50 శాతం పెంచాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఎస్ఏడీ మద్దతు ఇస్తుందని తెలిపారు. "చండీగఢ్‌లో జరిగిన పార్టీ సీనియర్ నేతల సమావేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశాం.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం పోరాడిన సిక్కు గురువుల బోధనల నుంచి శిరోమణి అకాలీదళ్ స్ఫూర్తి పొందుతుంది. శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఇప్పటికే తన సభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఆదర్శంగా నిలిచింది. పార్లమెంట్ ముందుకు వచ్చిన కీలక అంశాలపై చర్చించిన అనంతరం, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించేలా న్యాయమైన డిలిమిటేషన్ జరగాలని భావిస్తున్నాం. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'అన్ని రాష్ట్రాల్లో 50% స్థానాల సమాన పెంపు' ప్రతిపాదనకు మేము మద్దతు ఇస్తున్నాం' అని బాదల్ వెల్లడించారు. ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో డిలిమిటేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టినప్పుడు అకాలీదళ్ దానిని తీవ్రంగా వ్యతిరేకించి, ప్రతిపక్షాలతో కలిసి వ్యతిరేకంగా ఓటు వేసింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పంజాబ్‌కు తక్కువ స్థానాలు పెరుగుతాయని, ఇది పంజాబ్‌కు వివక్షపూరితమైనదని అప్పట్లో పేర్కొంది. కానీ, ఇప్పుడు పొత్తు చర్చలు వేగం పుంజుకోవడంతో 50% స్థానాల పెంపు హామీతో ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.2020లో వివాదాస్పద వ్యవసాయ చట్టాలతో బీజేపీ, అకాలీదళ్ మధ్య దాదాపు రెండున్నర దశాబ్దాల బంధం తెగిపోయింది. ఆ సమయంలో ఎన్డీయే కూటమి నుంచి అకాలీదళ్ బయటకు వచ్చింది. ఆ తర్వాత 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇరు పార్టీలు ఒంటరిగానే పోటీ చేశాయి. 2024 ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేకపోగా, అకాలీదళ్ కేవలం ఒక స్థానానికే పరిమితమైంది.పార్లమెంట్‌లో ప్రధానితో బాదల్ శుక్రవారం భేటీ కావడంతో కూటమి పునరుద్ధరణపై ప్రచారం మొదలైంది. పంజాబ్ బీజేపీ వర్గాలు, ఎస్ఏడి, ఆర్ఎస్ఎస్‌లతో పాటు కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన నేతలు కూడా పొత్తుకు అనుకూలంగా ఉన్నారు. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.గతంలో అకాలీదళ్ పెద్దన్న పాత్ర పోషించగా.. బీజేపీ చిన్న భాగస్వామిగా ఉండేది. కానీ, ఈసారి సమాన ప్రాతిపదికన పొత్తు ఉండాలని బీజేపీ కోరుతున్నట్లు సమాచారం. సీట్ల సర్దుబాటు వంటి వివరాలను తర్వాత చర్చించవచ్చని, పంజాబ్ పరిస్థితులను మెరుగుపరచడమే ప్రస్తుతం తమ ప్రాధాన్యత అని అకాలీదళ్ నేతలు చెబుతున్నారు

# రెంట్ బాయ్‌ఫ్రెండ్ తో జరాభద్రం



**హైదరాబాద్, ఆగస్టు 10,**సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్.. సోషల్ మీడియాలో జరుగుతున్న మరో మోసంపై యువతను అప్రమత్తం చేశారు. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల పేరుతో నెట్టింట జరుగుతున్న ప్రచారం వెనుక ఉన్న మోసాలను వివరిస్తూ అమ్మాయిలు, యువతులను అలర్ట్ చేశారు. ఆకర్షణీయమైన కుర్రాళ్ల ఫోటోలు పెట్టి, అమ్మాయిలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఇలాంటి కేటుగాళ్ల వలలో పడొద్దంటూ హెచ్చరించారు. ఇలాంటి మోసాలను గమనిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు.సోషల్ మీడియాలో జరిగే మోసాల నుంచి సైబర్ నేరాల వరకూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్. ముఖ్యంగా యువతీ, యువకులు మోసాలకు గురికాకుండా సోషల్ మీడియా ద్వారావారిని అలర్ట్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే రెంట్ బాయ్‌ఫ్రెండ్ పేరుతో నెట్టింట జరుగుతున్న మోసాలపై మరోసారి యువతను అప్రమత్తం చేశారాయన. ఆగస్ట్ నెలలో రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు వల వేసేందుకు సిద్ధంగా ఉన్నారని.. అలర్ట్‌గా ఉండాలని అమ్మాయిలకు సూచించారు.ఒంటరితనంతో బాధపడుతున్నారా? మీతో కాఫీ తాగడానికి, సినిమాకెళ్లడానికి అందమైన అబ్బాయి కావాలా? అది కూడా 50 శాతం ఆఫర్లతో అంటూ సోషల్ మీడియాలో కలర్‌ఫుల్‌గా కనిపించే పోస్టర్ల వెనుక సైబర్ మోసం దాగి ఉందని.. అమ్మాయిలు, యువతులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు విసురుతున్న కొత్త డేటింగ్ ట్రాప్ ఇదంటూ సజ్జనార్ హెచ్చరించారు. ఫేస్ బుక్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లోఆకర్షణీయంగా ఉండే అబ్బాయిల ఫోటోలను చూపిస్తూ.. కాఫీ మీటింగ్, సినిమా డేట్, షాపింగ్, ఈవెంట్లు, పెళ్లిళ్లు, ఫుల్ డే ప్యాకేజీ అంటూ కేటుగాళ్లు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. గోప్యత, భద్రత పాటిస్తామని, అక్రమ వ్యాపారం కాదని నమ్మబలుకుతూ బుకింగ్స్ కోసం డైరెక్ట్ మెసేజ్ చేయాలని కోరుతూ నెట్టింట ప్రచారం చేస్తున్నారని సజ్జనార్ వివరించారు."ఏఐతో సృష్టించిన, ఇంటర్నెట్ నుంచి సేకరించిన అందమైన కుర్రాళ్ల ఫోటోలను ప్రొఫైల్ పిక్చర్లుగా పెట్టి, మెసేజ్ చేసిన అమ్మాయిలతో తియ్యటి మాటలతో సంభాషణలు మొదలుపెడతారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్, అడ్వాన్స్ అమౌంట్ పేరుతో డిజిటల్ వ్యాలెట్లు, క్యూఆర్ కోడ్ల ద్వారా వేలాది రూపాయలు వసూలు చేసి, ఆపై అకౌంట్లను బ్లాక్ చేస్తారు. ఆన్‌లైన్ సంభాషణలు నమ్మి అపరిచిత వ్యక్తులను నేరుగా కలవడానికి వెళ్తే వారు మిమ్మల్ని సులభంగా ట్రాప్ చేసే ప్రమాదం ఉంది. ప్రేమ పేరుతో అబద్ధాలు చెప్పి మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చాటింగ్ క్రమంలో చాకచక్యంగా సేకరించిన ఫోన్ నంబర్లు, వ్యక్తిగత ఫోటోల ఆధారంగా ఆ తర్వాత బెదిరింపులకు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది." అని సజ్జనార్ యువతులు, అమ్మాయిలను అప్రమత్తం చేశారు.సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ రకమైన మోసపూరిత ప్రకటనలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం దృష్టిసారించిందని.. వీటికి బాధ్యులైన వారిపై వేగంగా దర్యాప్తు చేసి.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో అమ్మాయిలతో పాటుగా, వారి తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని.. తమ పిల్లలు సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు చూస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? బయట ఎవరిని కలుస్తున్నారు? అనే అంశాలపై తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు.సోషల్ మీడియాలో ఇలాంటి కేటుగాళ్లు ఇచ్చే డిస్కౌంట్ ఆఫర్లను చూసి మోసపోవద్దని.. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, కలవడం కానీ చేయవద్దని సూచించారు. ఎవరైనా ఇలాంటి సైబర్ కేటుగాళ్ల బారినపడినా, లేదా అనుమానాస్పద పోస్టులు గమనిస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కి కాల్ చేయాలని.. లేదంటే ఇ.ఎవతీఇతీతివ.ఇనీల.తిని పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు.

# బీసీల సెంట్రిక్ గా కవిత




**హైదరాబాద్, ఆగస్టు 10,** తెలంగాణ రక్షణ సేన పేరుతో కొత్త పార్టీ పెట్టుకున్న మాజీ ఎంపీ, మాజీ సీఎం కేసీఆర్ తనయ కవిత.. ఇప్పుడు వ్యూహం మార్చుకున్నట్టు తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు తెలంగాణ సెంటిమెంటు, ఉద్యమ కారులు.. వారి హక్కులు, ఉద్యోగాలు అంటూ.. రాజకీయ నినాదాలు చేసిన కవిత.. వీటి వల్ల వర్కవుట్ కాదని అర్థం చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె.. తన పంథాను సమూలంగా మార్చుకు న్నట్టు కనిపిస్తున్నారు.ప్రస్తుతం తెలంగాణలో బీసీ సామాజిక వర్గం అధికారిక లెక్కల ప్రకారం.. 43 శాతం మంది ఉన్నారు. అనధికారికంగా 50 శాతం వరకు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీలను తనవైపు తిప్పుకునే దిశగా కవిత రాజకీయాలకు పదును పెట్టినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం బీసీ ఓటు బ్యాంకు నికరంగా ఎవరికీ ఎడాప్ట్ కాలేదు. బీఆర్ఎస్ అయినా.. బీసీ గణనను తొలిసారి నిర్వహించామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీకైనా బీసీలు పూర్తిగా అంకితం కాలేదు. ఈ నేపథ్యంలో వారిని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు కవిత ప్రయత్నం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే బీసీల హక్కుల సాధన, ఏపీలో చేస్తున్న బీసీల రక్షణ హక్కు చట్టం తరహాలో తెలంగాణలోనూ బీసీలకు రక్షణ హక్కు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. రాజకీయంగా అదేవిధంగా రాజ్యాంగ పరంగా కూడా.. బీసీలకు 50 శాతం పదవులు కేటాయించాలని కోరుతున్నారు. వాస్తవానికి కవిత బీసీ కాకపోయినా.. ఆ వర్గాన్ని తనదైన శైలిలో తనవైపు తిప్పుకొనేందుకు బీసీల సమస్యలను భుజాని వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం నినాదాలకే పరిమితం కారాదని కూడా కవిత నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.బీసీల కోసం ఉద్యమం చేయాలనే దిశగా కవిత ఆలోచన చేస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంటు నుంచే ఆమె పని ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ వెయ్యి కార్లతో పార్లమెంటుకు పెరేడ్ నిర్వహించిన తరహాలో బీసీల కోసం.. వెయ్యి కార్లతో పార్లమెంటుకు పెరేడ్ నిర్వహించి.. ఢిల్లీ నుంచే తన వ్యూహాన్ని పెంచాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన కార్యాచరణపై ప్రస్తుతం కవిత కసరత్తు చేస్తున్నారు. ఇది అయిన తర్వాత.. రాష్ట్ర వ్యాప్తంగా బీసీల కోసం ఉద్యమం నిర్మించి.. జిల్లాల వారీగా పర్యటనలు చేయాలనినిర్ణయించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి ఇది ఏమేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

# 95 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కు గ్రీన్‌సిగ్నల్





**హైదరాబాద్, ఆగస్టు 10,** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 100 టీపీఎస్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా.. ఇప్పటికే తొలి మోడల్ పాఠశాలగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో ఏర్పాటు చేసిన స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించేలా సదుపాయాలు కల్పించారు.తాజాగా మరో 95 పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. వీటి నిర్మాణానికి మొత్తం రూ.928 కోట్ల వరకు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఒక్కో పాఠశాలకు భూమి, భవన పరిమాణం, మౌలిక సదుపాయాలను బట్టి సుమారు రూ.8 కోట్ల నుంచి రూ.14 కోట్ల వరకు ఖర్చు కానుంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అంచనాలు రూపొందించి పాఠశాల విద్యాశాఖకు పంపించారు.95 పాఠశాలల నిర్మాణాలకు అవసరమైన పరిపాలనా అనుమతుల కోసం పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యమంత్రి ఆమోదం అనంతరం ఉత్తర్వులు వెలువడితే టెండర్ల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. వీలైనంత త్వరగా పనులు మొదలుపెట్టి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా 2027-28 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేయాలన్న నిర్ణయం నేపథ్యంలో టీపీఎస్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం పెరిగింది.ఈ పాఠశాలలకు అవసరమైన నిధుల్లో 70 శాతం, అంటే సుమారు రూ.650 కోట్లను ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రుణం ద్వారా సమకూర్చాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. మిగిలిన 30 శాతం నిధులను రాష్ట్ర బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏఐఐబీ, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి భారీగా రుణాలు సమీకరించే ప్రణాళికలో భాగంగానే ఈ నిధులను వినియోగించనుంది. రుణం అందడంలో ఆలస్యం ఏర్పడినా పనులు ఆగిపోకుండా రాష్ట్ర నిధులతో తొలిదశ నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులు యోచిస్తున్నారు. ఏఐఐబీ తరఫున కన్సల్టెన్సీ ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తూ సంబంధిత అధికారులతో ప్రాజెక్టు అమలు, మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రమాణాలపై చర్చలు జరుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.టీపీఎస్‌లను కేవలం పాఠశాల భవనాలుగా కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనువైన క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కనీసం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఇప్పటికే కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందించేలా మౌలిక వసతులు కల్పించనున్నారు. తరగతి గదులతోపాటు డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, లైబ్రరీలు, ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన వసతులు, రవాణా సౌకర్యాలను కల్పించనున్నారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే ఆధునిక తరగతి గదులు, లైబ్రరీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ ల్యాబ్‌లు, డిజిటల్ క్లాసులు, క్రీడా వసతులు, ఉచిత రవాణా వంటి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు.విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడంతోపాటు పాలు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# తెలంగాణ కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్, ఆగస్టు 10,** తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతోపాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పునకు అకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే, కేబినెట్ నుంచి ఒకరికి ఉద్వాసన పలుకుతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ.. ప్రస్తుతం ఆమేరకు అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం అందరిలో ఉత్కంఠ నెలకొంది.పక్క రాష్ట్రమైన కర్ణాటలో మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం తన ఫోకస్‌ను తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పెట్టినట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. పలువురు సీనియర్, జూనియర్ ఎమ్మెల్యే మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. పలు సందర్భాల్లో బహిరంగంగానూ మంత్రి పదవి దక్కలేదని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి పదవి కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఈసారి కేబినెట్ విస్తరణలో ఎవరికి అదృష్టం వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కేబినెట్ విస్తరణకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతో పాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పునకు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండు బెర్త్ లలో ఎస్టీ, రెడ్డి సామాజిక వర్గాల వారికి చాన్స్ దక్కే అవకాశం ఉంది. ఎస్టీ సామాజిక వర్గం నుంచి రేసులో రామచంద్రు నాయక్, బాలు నాయక్ లు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఒకరికి మంత్రి పదవి దక్కేఅ వకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు.. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, సుందర్శన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి.తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఎలాంటి ప్రాతినిధ్యం లేదు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ కొనసాగుతున్నారు. అయితే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి కేటాయించాలని స్థానిక నేతలు కోరుతున్నారు. అధిష్టానం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యం ఇస్తే.. ఆ జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలో ఎవరికో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. మరోవైపు.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేసులో సుందర్శన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. మరో పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ పూర్తవుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటుండగా.. వీరిలో ఎవరిని మంత్రి పదవి వరిస్తుందనేది ఉత్కంఠగా మారింది.ఈసారి మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ప్రస్తుత కేబినెట్‌లో కొనసాగుతున్న వారిలో ఒకరికి ఉద్వాసన పలికే అవకాశాల ఉన్నట్లుగా ఇటీవల కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే, ఇప్పుడు అలాంటిదేమీ లేదని తెలుస్తోంది. ఒకవేళ ప్రస్తుతం మంత్రివర్గంలో ఉన్న ఒకరికి ఉద్వాసన పలికితే అదే సామాజిక వర్గం నుంచి మరొకరికి చాన్స్ దక్కే అవకాశాలు ఉన్నాయి.ల





# నిర్మాతలుగా నవతరం హీరోలు



ఇప్పటి హీరోల్లో కొందరు నటనలో కొనసాగుతూనే నిర్మాతలుగానూ అలరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఆ రూటులో సాగినవారెందరో ఉన్నారు. నవతరం కథానాయకుల్లో రామ్ పోతినేని, మంచు మనోజ్ వంటివారు చిత్ర నిర్మాణంలో అడుగుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. 'రాపో సినిమాటిక్స్' పతాకంపై తన సోదరుడు పోతినేని కృష్ణ నిర్మాతగా రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇక మంచు మనోజ్ 'ఎమ్.ఎమ్.ఆర్ట్స్' పతాకంపై ప్రతిభను ప్రోత్సహిస్తూ ఇతరులకు అవకాశాలు కల్పించే పనిలో ఉన్నారు. వీరిద్దరూ ప్రొడ్యూసర్స్ గా 'ఆన్ ద వే'లోనే ఉన్నారు. వీరి సినిమాలు జనం ముందుకు వచ్చాకే వారి అభిరుచి ఏ పాటిదో తెలుస్తుంది. ఇంతకు ముందు నితిన్, విజయ్ దేవరకొండ, అల్లరి నరేశ్, సుధీర్ బాబు వంటివారు కూడా నిర్మాతలుగా మారారు. అఖిల్ హీరోగా నితిన్ 'అఖిల్' సినిమా నిర్మించారు. 'మీకు మాత్రమేచెబుతా' అనే చిత్రంతో విజయ్ దేవరకొండ నిర్మాతగా మారారు. ఈ ఇద్దరు హీరోలు ఇతరులతో చిత్రాలు నిర్మించేసి తరువాత నిర్మాణం వైపు చూడలేదు. అల్లరి నరేశ్ 'బందిపోటు', సుధీర్ బాబు 'నన్ను దోచుకుందువటే' సినిమాల్లో హీరోలుగా నటిస్తూనే నిర్మించారు. మళ్ళీ చిత్ర నిర్మాణంవైపు వీరు కూడా చూడకపోవడం గమనార్హం. కిరణ్ అబ్బవరం ఇతరులతో 'తిమ్మరాజు పల్లి టీవీ' నిర్మించారు. తాను హీరోగా నటిస్తూ- దర్శకత్వం వహిస్తూ కిరణ్ అబ్బవరం 'రియాలిటీ' అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాతో కిరణ్ అబ్బవరం బహుముఖ ప్రజ్ఞ బయల్పడనుంది. అసలు పేరున్న హీరోలు సినిమాలు నిర్మించడమన్నది ఇప్పట్లోనే ఏదో మొదలయిందని ఈ తరం ప్రేక్షకులు భావించవచ్చు. కానీ, తెలుగు సినిమాలో తొలి స్టార్ హీరోగా నిలచిన మహానటుడు చిత్తూరు వి.నాగయ్యనే నిర్మాత, దర్శకునిగా సినిమాలు నిర్మించి ఆకట్టుకున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'త్యాగయ్య' చిత్రం అప్పట్లో అఖండ విజయం సాధించింది. ఎన్నో కేంద్రాలలో విజయోత్సవాలు జరుపుకుంది. నాగయ్యను ఏనుగు అంబారీలపై ఊరేగేలా చేసింది 'త్యాగయ్య'. ఆయన స్ఫూర్తితోనే తరువాత ఎందరో హీరోలు నిర్మాతలుగానూ సాగారు. నాగయ్యను ఆదర్శంగా తీసుకొని తరువాతి రోజుల్లో మేటి నటులుగా రాజ్యమేలిన యన్టీఆర్, ఏయన్నార్ కూడా చిత్ర నిర్మాణంలో సాగారు. యన్టీఆర్ తన తమ్ముడు త్రివిక్రమరావు నిర్మాతగా 'యన్.ఏ.టి.' పతాకంపై మరపురాని చిత్రాలు నిర్మించారు. ఏయన్నార్, దుక్కిపాటి మధుసూదనరావుతో కలసి 'అన్నపూర్ణ' బ్యానర్ పై జనం మెచ్చే చిత్రాలు రూపొందించారు. వీరి తరువాతి తరం హీరోలయిన కృష్ణ, కృష్ణంరాజు కూడా సొంత చిత్ర నిర్మాణంతో సాగారు. ఆ పై నటనిర్మాతగా మోహన్ బాబు రికార్డ్ స్థాయిలో చిత్రాలు నిర్మించారు. మంచు విష్ణు కూడా తండ్రి మోహన్ బాబు బాటలో పయనిస్తూ '24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ' బ్యానర్ పై సినిమాలు తెరకెక్కించారు. తాత యన్టీఆర్ చూపిన దారిలో నడుస్తూ నందమూరి కళ్యాణ్ రామ్ 'యన్టీఆర్ ఆర్ట్స్' పతాకంపై పలు చిత్రాలు నిర్మించి నటించారు. ఇతర హీరోలతోనూ చిత్రాలు తెరకెక్కించారు. తన సినిమాల ద్వారా పలువురు ప్రతిభావంతులైన దర్శకులను చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు.

# విజయ్ సేతుపతి టబు.. పూరి మాస్ స్వాగ్ గట్టిగానే..




దర్శకుడు పూరి జగన్నాథ్ క్యారెక్టర్లను చాలా బోల్డ్ గా డిజైన్ చేస్తుంటాడనే విషయం తెలిసిందే. కానీ ఈసారి ఏకంగా ఒక సీనియర్ నటికి ఫుల్ లెంగ్త్ మాస్ క్యారెక్టర్ రాసుకున్నాడు. విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్లమ్ డాగ్ లో టబు ఒక పవర్ ఫుల్ అవతార్ లో కనిపిస్తోంది. గౌరీ హెగ్డే అనే ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ గా టబు చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. లేటెస్ట్ విడుదల చేసిన గ్లింప్స్ తో ఓ క్లారిటీ వచ్చేసింది. వైకుంఠపురములో అమ్మగా కనిపించిన టబు మళ్ళీ పెద్దగా తెలుగులో కనిపించలేదు. క్యూట్ గా, కూల్ గా ఉండే పాత్రలు చేసిన టబు, ఇలా ఒక బస్తీలోకి ఎంటర్ అయి సిగరెట్ తాగుతూ మాస్ స్వాగ్ చూపించడం ఆడియన్స్ కి కొత్త కిక్ ఇస్తుంది. ఏయ్ మా బస్తీలోకి ఎందుకొచ్చావు అని ఒకడు అడిగితే.. నీ బాబుదా బస్తీ అంటూ గూండాలను చితక్కొట్టే సీన్ చూస్తుంటే ఈ పాత్రను ఎంత వయొలెంట్ గా డిజైన్ చేశారో అర్థం చేసుకోవచ్చు. కేవలం ఐటీ రైడ్స్ కే పరిమితం కాకుండా కంప్లీట్ యాక్షన్ మోడ్ లోకి వెళ్ళిపోయింది. పూరి జగన్నాథ్ డైలాగ్స్ కి ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. ఈ గ్లింప్స్ లో టబు చెప్పే డైలాగ్స్ కూడా అదే రేంజ్ లో పేలాయి. విజయ్ సేతుపతి లాంటి ఇంటెన్స్ యాక్టర్ ని కుర్చీలో కూర్చోబెట్టి, మెడ దగ్గర కర్ర పెట్టి బెదిరించే సీన్ సినిమాకే హైలైట్ అనిపిస్తోంది. "మా ఓల్డ్ సిటీలో ఫస్ట్ కాలుస్తాం, తర్వాత మాట్లాడతాం" అని టబు చెప్పే మాటలు ఈ పాత్ర యాటిట్యూడ్ కు పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాయి. ఈ ఇద్దరి మధ్య స్క్రీన్ మీద జరిగే వార్ మామూలుగా ఉండదని ఈ ఒక్క సీన్ తో చెప్పకనే చెప్పారు. రెగ్యులర్ సినిమాల్లో లేడీ ఆఫీసర్స్ అంటే కేవలం ఫైల్స్ పట్టుకుని సీరియస్ లుక్స్ ఇస్తుంటారు. కానీ ఇక్కడ రూల్స్ బ్రేక్ చేసి, చేతిలో కర్ర పట్టుకుని విలన్ గ్యాంగ్ తో నేరుగా ఫైట్ చేసే స్థాయికి క్యారెక్టర్ ని ఎలివేట్ చేశారు. విజయ్ సేతుపతి లాంటి స్ట్రాంగ్ విలన్ లేదా హీరోకి సరైన పోటీ ఇవ్వాలంటే ఆపోజిట్ రోల్ కూడా అంతే బలంగా ఉండాలి. ఆ స్పేస్ ని టబు తన స్క్రీన్ ప్రెజెన్స్ తో వంద శాతం ఫిల్ చేసేలా కనిపిస్తోంది. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ని పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్స్ పై పూరి జగన్నాథ్, ఛార్మి, జెబి నారాయణ్ రావు భారీగా నిర్మిస్తున్నారు. ఈ గ్లింప్స్ లో టెక్నికల్ వాల్యూస్ కూడా చాలా స్టాండర్డ్ గా ఉన్నాయి. కెమెరా వర్క్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టబు క్యారెక్టర్ మూడ్ ని పర్ఫెక్ట్ గా క్యారీ చేశాయి. బస్తీ వాతావరణాన్ని చాలా రియలిస్టిక్ గా, డార్క్ థీమ్ తో చూపించిన తీరు సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. చాలా గ్యాప్ తర్వాత తెలుగులో టబు ఒక డిఫరెంట్ అటెంప్ట్ చేస్తోంది. 33 టెంపుల్ రోడ్ అనే ట్యాగ్ లైన్ తో వస్తున్న ఈ స్లమ్ డాగ్ సినిమాను తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ చేస్తున్నారు. ఒక పక్క నటనతో మ్యాజిక్ చేసే విజయ్ సేతుపతి, మరో పక్క ఎప్పుడూ చూడని కొత్త కోణంలో టబు. ఈ ఇద్దరి కాంబో కచ్చితంగా థియేటర్లలో ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ ఇచ్చే అవకాశం ఉంది. మరి పూరి కంటెంట్ ఎంత కొత్తగా ఉంటుందో చూడాలి.

# రామ్ చరణ్ -తారక్-ప్రభాస్ సీన్ లోకి వచ్చేదెప్పుడు?




తెలుగు చిత్ర పరిశ్రమలో మారుతున్న వ్యాపార సరళికి అనుగుణంగా స్టార్ హీరోలు కేవలం నటనకే పరిమితం కాకుండా అడుగులు వేరే రంగాల వైపు కూడా వేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో మహేష్ , అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, రవితేజ లాంటి అగ్ర హీరోలు మల్టీప్లెక్స్ - థియేట్రికల్ బిజినెస్‌లోకి అడుగుపెట్టి విజయవంతంగా వ్యాపారాలను విస్తరిస్తున్నారు. ఏషియన్ సినిమాస్ తో కలిసి మహేష్ ఏఎంబీ సినిమాస్ ద్వారా ఈ ట్రెండ్‌కు శ్రీకారం చుట్టగా, బన్నీ అల్లు సినిమాస్ రూపంలో ఈ రంగంలోకి దిగారు. ఇలా మిగతా హీరోలు కూడా థియేటర్ల వ్యాపారంలో రాణిస్తుండటంతో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ లాంటి టాప్ స్టార్స్ ఎప్పుడు ఎంట్రీ ఇస్తారనే చర్చ ట్రేడ్ వర్గాల్లో - అభిమానుల్లో మొదలైంది. అభిమానులు కోరుకుంటున్నట్లుగానే ఈ అగ్ర హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి ప్రవేశించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే కాలక్రమేణా మారుతున్న పరిస్థితుల్లో చిన్న చిన్న డిస్ట్రిబ్యూటర్లు, థియేటర్ యజమానులు భారీ మల్టీప్లెక్స్‌లను నిర్వహించడం ఆర్థికంగా భారంగా మారుతోంది. నిరంతరం అప్‌గ్రేడ్ అవుతున్న టెక్నాలజీ, సౌండ్ సిస్టమ్స్, లగ్జరీ సీటింగ్ ఏర్పాట్లు చేయడం చిన్న స్థాయి థియేటర్ల యజమానులకు కష్టతరంగా మారింది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా వందలాది సంఖ్యలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఇప్పటికే మూతపడ్డాయి. మరికొన్ని ఇతర వ్యాపార సముదాయాలుగా మారిపోయాయి. ఈ ప్రమాదకర పరిస్థితిని నివారించాలంటే టాలీవుడ్‌లోని ఆర్థికంగా బలమైన టాప్ హీరోలు రంగంలోకి దిగడం అత్యంత అవసరంగా మారింది. థియేటర్ల సంస్కృతిని, సినిమా ప్రదర్శనారంగాన్ని కాపాడుకోవడం అనేది ప్రేక్షకుల అవసరం మాత్రమే కాదు. అంతకంటే ఎక్కువగా ఇండస్ట్రీని నడిపిస్తున్న హీరోలకు, నిర్మాతలకు అత్యంత ప్రాణాధారమైన విషయం. సినిమాకు కోట్లాది రూపాయల బడ్జెట్ పెట్టి ప్రొడ్యూస్ చేస్తున్నప్పుడు ఆ సినిమాను ఆడేందుకు సరైన స్క్రీన్లు అందుబాటులో లేకపోతే కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఓటీటీల హవా విపరీతంగా పెరిగిన రోజుల్లో థియేటర్లకు వచ్చి సినిమా చూసే అనుభూతిని ప్రేక్షకులు కోల్పోకుండా ఉండాలంటే పటిష్టమైన థియేట్రికల్ నెట్‌వర్క్ ఉండాలి. సింగిల్ స్క్రీన్లను పూర్తిగా కోల్పోకుండా వాటి స్థానంలో ఆధునిక హంగులతో కూడిన మల్టీప్లెక్స్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత చిత్ర పరిశ్రమ పెద్దలపై ఉంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి గ్లోబల్ స్టార్స్ తమ సినిమాల విజయాలకే పరిమితం కాకుండా థియేట్రికల్ రంగంలోకి పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇండస్ట్రీకి బలమైన భద్రతను కల్పించొచ్చని నిపుణులు భావిస్తున్నారు. వారికున్న ఆర్థిక సామర్థ్యంతో పాటు విశాలమైన ఫ్యాన్ బేస్‌ను ఉపయోగించి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ అత్యాధునిక మల్టీప్లెక్స్ చైన్‌లను ఏర్పాటు చేసే అవకాశం ఉందంటున్నారు. దీని వల్ల సినిమాల విడుదలకు థియేటర్ల కొరత సమస్య ఎప్పటికీ తలెత్తదు. అంతేకాదు ఇతర చిన్న, మధ్యతరహా సినిమాలకు కూడా సరైన స్క్రీన్ కౌంట్ దక్కేలా చేయడానికి అగ్ర హీరోల థియేటర్ల నెట్‌వర్క్ ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే టాలీవుడ్‌ను శాసించే అగ్ర హీరోలు సినిమా నిర్మాణంతో పాటు థియేట్రికల్ ఎగ్జిబిషన్ రంగంలోనూ తమ ప్రభావాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైంది. సింగిల్ స్క్రీన్‌ల కనుమరుగును అడ్డుకుంటూ సరికొత్త మల్టీప్లెక్స్ హంగులతో థియేటర్ రంగాన్ని బతికించుకోవాల్సిన బాధ్యత ఉంది. రామ్ చరణ్, తారక్, ప్రభాస్ లాంటి దిగ్గజాలు కూడా ఈ బిజినెస్‌లోకి ప్రవేశిస్తే తెలుగు సినిమా రంగానికి వస్తున్న సరికొత్త విప్లవం మరింత బలోపేతం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మరింత ఫిట్‌గా కావ్య థాపర్... న్యూ లుక్ వైరల్!



తెలుగు చిత్రసీమలో తన అందం, అభినయంతో ఆకట్టుకున్న కథానాయిక కావ్య థాపర్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. కెరీర్ ప్రారంభంలో కాస్త బొద్దుగా కనిపించిన ఈ బ్యూటీ, ఇప్పుడు బరువు తగ్గి ఎంతో సన్నగా, ఫిట్‌గా మారిపోయింది. ఆమె కొత్త మేకోవర్ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఎంతో కాన్ఫిడెంట్‌గా స్టైలిష్ డ్రెస్సుల్లో ఆమె దిగిన ఫోటోషూట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తాజా ఫోటోషూట్‌లో కావ్య థాపర్ ఎంతో చిక్ అండ్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రింటెడ్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌తో పాటు వేరొక పిక్‌లో ఫ్లోరల్ క్రాప్ టాప్, హై-స్లిట్ స్కర్ట్ ధరించి ఎంతో గ్లామరస్‌గా మెరిసిపోయారు. పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో పాటు గోల్డ్ బ్యాంగిల్స్, హై హీల్స్ జతచేసి ఇచ్చిన ఫ్యాషన్ పోజులు ఆమెలోని కొత్త ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. ఈ న్యూ లుక్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. 'నేను రెడీ' ప్రమోషన్లలో సందడి: 2024లో వచ్చిన 'విశ్వం' సినిమా తర్వాత కావ్య థాపర్ నటించిన లేటెస్ట్ చిత్రం 'నేను రెడీ'. ఈ సినిమా ఆగస్టు 28న విడుదల కాబోతుండటంతో, ఆమె ప్రమోషన్ కార్యక్రమాల్లో జోరుగా పాల్గొంటున్నారు. ఈ ఈవెంట్లకు హాజరైన కావ్యను చూసిన ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. గతంతో పోలిస్తే మరింత స్లిమ్‌గా, మునుపెన్నడూ లేనంత గ్లామరస్‌గా కనిపిస్తూ అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంటున్నారు. సినిమా అవకాశాలు, కెరీర్ గ్రాఫ్: తొలినాళ్లలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కావ్య, తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. అయితే ఈ మధ్య కాలంలో ఆమెకు అవకాశాలు కాస్త తగ్గడంతో, తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి మేకోవర్ అయ్యారు. ఈ కొత్త అవతారంతో ఆమె మళ్లీ వరుస ప్రాజెక్టులతో బిజీ కావడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. గ్లామర్ ప్రపంచంలో ఫిట్‌నెస్‌కు ఉన్న ప్రాధాన్యతను గుర్తిస్తూ కావ్య థాపర్ సాధించిన ఈ ట్రాన్స్‌ఫార్మేషన్ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. రాబోయే 'నేను రెడీ' చిత్రం ఆమె కెరీర్‌కు మంచి మైలేజ్ ఇస్తుందని, ఈ కొత్త గ్లామరస్ లుక్ మరింతమంది దర్శకుల దృష్టిని ఆకర్షిస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కావ్య థాపర్ లేటెస్ట్ పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# యనతార తీసుకున్న నిర్ణయం ఇండస్ట్రీకి సంకేతమా?

లేడీ సూపర్ స్టార్ నయనతార చాలా కాలంగా తన చుట్టూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిర్మించుకున్నారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రజల్లో కనిపించడం, సినిమాల ప్రమోషనల్ ఈవెంట్లకు దూరంగా ఉండడం, తన యాక్టింగ్‌తోనే ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఆమె బ్రాండ్‌లో భాగంగా మారిపోయాయి. అదే కారణంగా ఆమె ప్రజల్లో కనిపించే ప్రతి సందర్భం ఒక ప్రత్యేక డిస్కషన్‌కు దారి తీస్తుంది. అయితే రీసెంట్ గా టాక్సిక్ ప్రమోషనల్ ఈవెంట్లలో ఆమె పాల్గొనడం కేవలం ఒక పార్టిసిపేషన్ గా చూడలేం. ఇది పర్సనల్ ఇమేజ్‌లో వచ్చిన మార్పు కంటే, స్టార్‌డమ్ కొత్త నియమాలను అంగీకరించే స్ట్రాటజిక్ డెసిషన్ గా చూడాల్సిన అవసరం ఉంది. గతంలో స్టార్ పవర్ మాత్రమే చాలనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు మాత్రం భారీ బడ్జెట్ సినిమాలు, పాన్ ఇండియా రిలీజులు, సోషల్ మీడియా ఇంపాక్ట్, డిజిటల్ విజిబిలిటీ వంటి అంశాలు ప్రమోషన్స్‌ను సినిమాకు కీలక భాగంగా మార్చేశాయి. ముఖ్యంగా ఒక సినిమా రిలీజ్ తర్వాత తరచుగా వినిపించే విమర్శల్లో ప్రమోషన్స్ చేయలేదు అనేది కూడా ఒకటి. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా, నటీనటులు ప్రేక్షకుల ముందుకు రాలేదనే అభిప్రాయం చాలా వేగంగా వ్యాపిస్తుంది. అలాంటి పరిస్థితిని నయనతార ముందుగానే అడ్డుకోవడానికి ప్రమోషన్లలో పాల్గొనడం రిస్క్ మేనేజ్‌మెంట్ దృష్టిలో కూడా ఒక తెలివైన అడుగుగా కనిపిస్తుంది. అంటే సినిమా సక్సెస్‌కు మాత్రమే కాదు, సినిమా తర్వాత వచ్చే నెగెటివ్ నేరేటివ్‌ను కూడా నియంత్రించే ప్రయత్నంగా దీన్ని చూడొచ్చు. ఇందులో మరో ఇంట్రెస్టింగ్ అంశం నయనతార పర్సనల్ ఇమేజ్. ఫ్యాన్స్ తో దూరంగా ఉండే స్టార్ అనే భావన ఆమె చుట్టూ చాలా కాలంగా ఉంది. కానీ ఇప్పుడు ప్రేక్షకులు సినిమాతో పాటు నటీనటులతో కూడా కనెక్ట్ కావాలనుకుంటున్నారు. ప్రమోషనల్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా క్లిప్స్ ద్వారా ఏర్పడే ఆ కనెక్షన్ కూడా మార్కెట్ వాల్యూలో భాగమవుతోంది. అందుకే నయనతార ప్రమోషన్స్‌లో కనిపించడం కేవలం ఒక ఈవెంట్ అటెండ్ చేయడం కాదు.

# కార్పొరేట్ల కు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ విధానాలపై నిరసన

## - జయప్రదమైన రైతు, కార్మిక సంఘాల జైల్ బరో కార్యక్రమం

## -వేలాదిగా కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు

**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఆగస్టు 10)**

వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ లోఏఐటీయూసీ, సీఐటీయూ, టియు సీ ఐ, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులకు కార్మిక సంఘాల నాయకుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం కార్మిక సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్మిక సంఘాల నాయకులను విడుదల చేయాలని కార్మికులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ను చేరుకొని నినాదాలు చేశారు. పోలీసులు సొంత పూచీకత్ పై కార్మిక సంఘాల నేతలను విడుదల చేశారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష,ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎన్ రమేష్,మండ్ల రాజు, టి యు సీ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్మయ్య, అరుణ్ కుమార్, ఏఐకెస్ జిల్లా కార్యదర్శి రాబర్ట్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేష్ ఆచారి జిల్లా ఉపాధ్యక్షులు జి ఎస్ గోపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అజయ్, మేకల ఆంజనేయులు తెలంగాణ ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజన్న, వెంకటయ్యలు మాట్లాడుతూకార్పొరేట్ల ఆక్రమణకు, న్యాయమైన వేతనాలను తిరస్కరించడానికి వ్యతిరేకంగా కార్మికులు, రైతుల ఐక్యతను చాటడమే. అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేందుకు హామీ కల్పించడంతో పాటు, సిటు ప్లస్ 50 శాతం ఫార్ములాతో లెక్కించిన మేరకు పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి)నుచెల్లించేందుకు చట్టబద్ధమైన హామీ కల్పించాలన్న డిమాండ్ చేశారు.దీనికి తోడు, నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాన్ని పెంచాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా తిరస్కరించాలని, ప్రతిపాదిత విత్తన బిల్లు, 2025ను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ ప్రైవేటీకరణ, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి.కార్మికులందరికీ నెలకు రూ.31 వేలు చొప్పున కనీస వేతనం చెల్లించాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ)ని పునరుద్ధరించి, 200 రోజుల పని దినాలు, రోజుకు రూ.700 దినసరి వేతనం అమల్లోకి తేవాలి.సార్వత్రిక సామాజిక భద్రత ఫించను నెలకు రూ.10 వేలు చొప్పున అందజేయాలన్నారు.ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదించిన సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాతో అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని ప్రమాదంలోకి నెట్టేసేలా అమెరికాతో చేసుకున్న అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలనీ,వ్యవసాయ, ఆహార శుద్ధి, ఆహార ఎగుమతులు,



అలాగే వ్యూహాత్మక ఎంఎస్ఎంఇ రంగాల్లో విదేశీ ప్రత్యక్ష? పెట్టుబడులు (ఎఫ్డిఐ)లను అనుమతించరాదన్నారు. భారత ఆహార సంస్థ (ఎఫ్సిఐ)ని రక్ష?ంచి మరింత బలోపేతం చేయాలనీ,ఎఫ్సిఐ గోదాముల స్థానంలో అదానీ – లీప్ ఇండియా గుత్తాధిపత్యానికి తెర దించాల విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లు 2025, విత్తన బిల్లు 2025, ఎన్ఎఫ్ఎస్ఎ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. సహకార సంస్థల్లో కార్పొరేట్ సంస్థల ఆక్రమణలను ఆపేయాలి. అన్నదాతల నేతృత్వంలో ప్రజాస్వామిక సహకార సంస్థలను బలోపేతం చేయాలన్నారు.సమగ్రమైన రుణ మాఫీ పథకాన్ని ప్రకటించి అప్పుల ఊబిలో నుంచి గ్రామీణ ప్రజలను గట్టెక్కించాలనీ,ఆత్మహత్యకు పాల్పడిన రైతుల కుటుంబాలకు రూ.25 లక్ష?ల చొప్పున పరిహారం అందజేయాలన్నారు.

బలవంతపు భూసేకరణను, కార్పొరేట్ భూసమీకరణను ఎటువంటి పరిస్థిత్లోనూ చేపట్టకూడదు.భూ సేకరణ చట్టం 2013, అటవీ హక్కుల చట్టం 2006, పీసా 1996 చట్టాల ప్రకారం భూ హక్కులను పరిరక్ష?ంచాలన్నారు.ఎరువులు, ఇంధనం, వంటగ్యాసు, పెట్రోలు, డీజిల్ ధరలను నియంత్రించాలి. సబ్సిడీలను పునరుద్ధరించాలి. రైతులందరికీ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పంటల బీమా, పశువుల బీమా కల్పించాలన్నారు.వాటర్షెడ్లను అభివృద్ధి చేసి ప్రతి పొలానికి నీటి సౌకర్యం కల్పించాలి.వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో పారదర్శకమైన సహాయాన్ని అందజేయాలన్నారు. ఇందుకోసం తగిన నిధులు కేటాయించాలి.విద్య కోసం స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 6 శాతం నిధులు కేటాయించాలన్నారు.కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో 6 శాతం, అలాగే జిడిపిలో 3 శాతం నిధులను పరిశోధన, అభివృద్ధి రంగానికి కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి లీల, లక్ష్మి, డి హెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎంపీ ఆర్డీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు చిన్న కురుమన్న, శ్రీను, నరసింహ, నరేందర్,గాంధీ, పెద్ద మొగులయ్య,రిక్షా రాములు, టి యు సి ఐ నాయకులు గణేష్, పెంటయ్య దేవమ్మ,జ రాజు, సిఐటియు నాయకులు బొబ్బిలి నిక్సన్, సూర్యవంశం రాము, బుచ్చమ్మ,ఎస్ రాజు,సునీత, శారద, కవిత తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

## -1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను వెంటనే రద్దు చేయాలి

## -వనపర్తిలో బ్లాక్ డే సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ



**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఆగస్టు 10)**

1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ హక్కుల సాధన సమితి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న బ్లాక్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి రాజీవ్ చౌక్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి రాజ్యాంగ హక్కుల సాధన సమితి వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ గొర్ల కృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రతినిధి కొమ్ము చెన్నకేశవులు మాదిగ, కెవిపిఎస్ నాయకులు గంధం భగత్ , సిపిఎం పుట్ట ఆంజనేయులు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3 దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కులకు అడ్డంకిగా ఉందన్నారు. ఈ ఉత్తర్వులను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.దేశంలోని అన్ని మతాలపై కుల వ్యవస్థ ప్రభావం కొనసాగుతోందని, మతం మారినప్పటికీ దళితులపై సామాజిక వివక్ష పూర్తిగా తొలగిపోవడం లేదన్నారు. దళితులు ఏ మతంలో ఉన్నా కుల వివక్షకు గురవుతున్న పరిస్థితిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. సిక్కు, బౌద్ధ దళితుల మాదిరిగా దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలిసిక్కు, బౌద్ధ మతాల్లోని దళితులకు ఎస్సీ హోదా కల్పించిన విధంగానే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.క్రైస్తవ మతంలోకి మారిన ఇతర సామాజిక వర్గాల సామాజిక హోదా పూర్తిగా ?మారనప్పుడు, కేవలం దళితుల హోదానే ఎందుకు మారుతుందని ప్రశ్నించారు. మతం ఆధారంగా దళితుల రాజ్యాంగ హక్కులను నిరాకరించడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని అన్నారు.దళిత క్రైస్తవుల హక్కుల కోసం ఉద్యమం ఉధృతం చేస్తాందళిత క్రైస్తవులు తమ రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో, దేశంలో దళిత క్రైస్తవులు, దళిత పాస్టర్లపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు."దళితులు ఏ మతంలో ఉన్నా వారికి గౌరవం, గుర్తింపు, రాజ్యాంగ హక్కులు దక్కాలి. 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తాం" అని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, సీపీఎం, సీపీఐ, డీఎస్పీ, కేఎన్పీఎస్ తదితర ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో

జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ కె.థామస్ బెంజమేన్ ,డేవిడ్ పాస్టర్ ఇమ్మానియేల్ ఎస్సీ. ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు విశ్వం బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ డిఎస్పి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , సిపిఎం జిల్లా అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు సిపిఐ జిల్లా అధ్యక్షులు రమేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ వార్డ్ కౌన్సిలర్ మదన్ , భారత్ సేవా టీం బాల గోవింద్ కె ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వీరపోగు గోవింద్ ఐద్వ అధ్యక్షులు లక్ష్మీ సామాజిక నేత గంధం నాగరాజు యాకోబు విజయకుమార్ ఏ. రంజిత్, పి.భాస్కర్ , ప్రసాద్ , పాస్టర్స్ లాజర్స్ యుగేందర్, వేణు జనార్దన్ ,మనహర్ ,అమర్ ,పాస్టర్ అనిల్ కుమార్,, గోర్ల అనిల్ కుమార్, కె జె ఎస్ సామేలు, గంధం పరంజ్యోతి ,రంగస్వామి మన్మోహన్ రవి , శ్రీను, అజయ్ మాదిగ, చెన్నయ్య మాదిగ, వేదాంత్ , క్రిస్టియన్ పాస్టర్లు, దళిత క్రైస్తవులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**సత్య వార్త మహబూబ్ నగర్**

మహబూబ్ నగర్ ఫస్ట్ మరియు మహబూబ్ నగర్ జిల్లా సాంస్కృతిక సేన ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన అంబేద్కర్ కళాభవన్లో నిర్వహించనున్న ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్ను ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చెస్ వంటి మేధస్సును పెంపొందించే క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువతలో ఆలోచనా శక్తి, ఏకాగ్రత పెంపొందించడంలో ఇటువంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు టంకర శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, రాజు, కేశవులు, ఆనంద్ బాబు, శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కృష్ణారావు జన్మదిన వేడుకలు



**సత్య వార్త కొల్లాపూర్**

కొల్లాపూర్ శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను సోమవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృష్ణారావు అభిమానులు ఘనం గా నిర్వహించుకున్నారు. ఈ సందర్భం గా కొల్లాపూర్ పట్టణం లోని శ్రీవాణి విద్యా నిలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కృష్ణారావు జన్మదిన వేడుకలను నిర్వహించగా ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇందిరాగాంధీ అభిమాన సంఘం అధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగినేని జగదీశ్వరుడు ప్రసంగిస్తూ కొల్లాపూర్ ప్రాంతాన్ని కోనసీమ గా అభివృద్ధి చేస్తూ విద్యా వైద్య వ్యవసాయ రంగాలను అభివృద్ధి పరుస్తూ







అనేక సేవలందిస్తున్న సహృదయ ప్రజా నాయకుడు మంత్రి కృష్ణారావు అని అన్నారు.ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల హర్షధ్వానాల మధ్య వారి జన్మదిన సందర్భం గా కేక్ కట్ చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# టీపీసీసీలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ల

## సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యం

**హైదరాబాద్, ఆగస్టు 10**,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) నిర్మాణంలో ముఖ్యమైన మార్పులు రాబోతున్నట్లు కనిపిస్తోంది. పార్టీ అధికార వర్గం ఒకే వ్యక్తి చేతుల్లో అధికారం కేంద్రీకరించకుండా, వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో కుల, వర్గ సమతుల్యతను కాపాడుకోవాలని వ్యూహాత్మకంగా టీపీసీసీ అడుగులు వేస్తోంది.పార్టీ ఇన్చార్జి మీనాక్షి ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలోనే ఈ విషయం ప్రధానంగా చర్చకు వచ్చింది. ఏఐసీసీ స్థాయి నుంచి టీపీసీసీలో నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలనే ప్రతిపాదనకు అంతా ఓకే చెప్పారు. ఇది స్థానిక నాయకత్వం, కేంద్ర నాయకత్వం మధ్య సమన్వయంతో జరుగుతున్న ప్రక్రియను సూచిస్తుంది. కేవలం ఒక చీఫ్పైనే భారం పడకుండా, బహుళ నాయకత్వ నమూనాను అమలు చేయాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది.ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ బీసీ నేపథ్యం నుంచి వచ్చినవారు కావడం ఈ నిర్ణయానికి మూలకారణం. ఒక వర్గం మాత్రమే ఆధిపత్యం చెలాయించకుండా, ఇతర సామాజిక వర్గాల నుంచి ప్రతినిధులను తీసుకురావాలనే స్పష్టమైన ఆలోచన ఉంది. దీని ద్వారా పార్టీ లోపలి అసంతృప్తిని తగ్గించి, విస్తృత సామాజిక ఆధారాన్ని బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అనిపిస్తోంది.సామాజికవర్గాల వారీగా సముత్యం పాటిస్తు నలుగురిని ఎంపిక చేసినట్లు తెలిసింది. ఇక ఆమోదముద్రే తరువాయి అని తెలుస్తోంది. ఎంపిక చేసిన నలుగురు పేర్లను పీసీసీ జాతీయ నాయకత్వానికి పంపినట్లు సమాచారం. ఎంపిక చేసినవారిలో ఎస్సీ వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ వర్గం నుంచి బలరాం నాయక్, మైనారిటీ వర్గం నుంచి అజ్మతుల్లా లేదా ఒబైదుల్లా, ఓసీ వర్గం నుంచి రోహిన్ రెడ్డి లేదా పద్మావతి రెడ్డికి అవకాశం దక్కనుంది.వర్కింగ్



ప్రెసిడెంట్లతోపాటు ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి కూడా చర్చనీయాంశమైంది. ఈ పదవికి జగ్గారెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. ప్రచార వ్యూహాలు, సందేశాల రూపకల్పనలో అనుభవం ఉన్న నాయకులను ముందుంచడం పార్టీ ప్రచార యంత్రాంగాన్ని బలోపేతం చేసే ప్రయత్నంగా చూడవచ్చు.నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం టీపీసీసీని మరింత వికేంద్రీకృతంగా మార్చగలదు. ఒకే వ్యక్తి నిర్ణయాలపై ఆధారపడకుండా, వివిధ వర్గాలు, ప్రాంతాలు, సమస్యలపై సమాంతరంగా పని చేసే అవకాశం ఏర్పడుతుంది. అయితే, ఇలాంటి బహుళ నాయకత్వ నమూనా విజయవంతం కావాలంటే స్పష్టమైన బాధ్యతల పంపిణీ, సమన్వయం అవసరం. లేకపోతే అంతర్గత పోటీలు, సంకేతాల గందరగోళం ఏర్పడే అవకాశం కూడా ఉంది.తెలంగాణలో కాంగ్రెస్ తన సామాజిక ఆధారాన్ని విస్తృతం చేసుకోవాలని, అంతర్గత సమతుల్యతను కాపాడుకోవాలని టీపీసీసీ చూస్తున్నట్లు స్పష్టమవుతోంది. తదుపరి నిర్ణయాలు ఎలా ఉంటాయో, ఎవరు కచ్చితంగా ఎంపిక అవుతారో చూడాలి.

# రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం వయా పాకిస్థాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10**, రష్యా నుంచి భారత్కు రైల్వే కనెక్టివిటీని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆ దేశ ఉప ప్రధాని మరాట్ ఖుస్నులిన్ ప్రతిపాదించారు. ఈ మార్గం తుర్క్మెనిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా సాగి హిందూ మహాసముద్రానికి చేరుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్తో అనుసంధానమయ్యే ఏ మార్గమైనా పరిశీలించేందుకు అనుకూలమేనని స్పష్టం చేశారు. బోస్ఫరస్, హర్మ్యూజ్ జలసంధుల వద్ద ఎదురయ్యే భద్రతా, వాణిజ్యపరమైన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ భూభాగ మార్గాల అవసరం పెరుగుతోందని రష్యా భావిస్తోంది.రష్యా నుంచి భారత్కు రైలులో సరుకు రవాణా చేసే మార్గం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని కీలక సముద్ర వాణిజ్య మార్గాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో.. సముద్ర మార్గాలకు ప్రత్యామ్నాయంగా భారీ రైల్వే కారిడార్ను అభివృద్ధి చేసే అవకాశాన్ని రష్యా పరిశీలిస్తోంది. రష్యా ఉప ప్రధాని మరాట్ ఖుస్నులిన్ ఈ ప్రతిపాదనను ప్రస్తావించారు. రష్యా నుంచి హిందూ మహాసముద్రం వరకు రైల్వే లింక్ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆయన సూచించారు. తుర్క్మెనిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా ఈ రైల్వే మార్గాన్ని తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్కు చేరుకునే అవకాశం కల్పించే ఏ రూట్ అయినా తమకు పరిశీలనీయమేనని పేర్కొన్నారు.బోస్ఫరస్, హోర్ముజ్ జలసంధులపై ఆధారపడే అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు భద్రతాపరమైన ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో రష్యా ఈ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హర్మ్యూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు నాలుగో వంతు, ప్రపంచ ఎల్ఎన్జీ సరఫరాల్లో దాదాపు ఐదో వంతు ఈ ప్రాంతం గుండా సాగుతుందని అంచనా. ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది.ఇటీవలి కాలంలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరగడంతో హర్మ్యూజ్ జలసంధి ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సముద్ర మార్గాల్లో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు అవసరమని రష్యా భావిస్తోంది. రష్యా



ప్రతిపాదనల ప్రకారం సాధ్యమైన రైల్వే కారిడార్ తుర్క్మెనిస్తాన్ నుంచి ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా హిందూ మహాసముద్రంకు చేరేలా ఉండనుంది. ఈ మార్గం పూర్తిగా అమలులోకి వస్తే రష్యాకు సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని కొంత మేర తగ్గించే అవకాశం ఉంటుంది.ముఖ్యంగా భారత్తో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ తరహా భూభాగ రవాణా మార్గం ఉపయోగపడే అవకాశం ఉందని రష్యా భావిస్తోంది. అయితే ప్రతిపాదిత మార్గంలో ఉన్న దేశాల భౌగోళిక, భద్రతా, రాజకీయ పరిస్థితులు, మౌలిక వసతులు వంటి అనేక అంశాలు ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను ప్రభావితం చేయనున్నాయి.రష్యా చేస్తున్న ప్రతిపాదనలో భారత్కు అనుసంధానం కల్పించే మార్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం కనిపిస్తోంది. భారత్కు చేరుకునే అవకాశం ఉన్న ఏ రూట్ అయినా పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా ఉప ప్రధాని పేర్కొనడం దీనికి సంకేతంగా భావిస్తున్నారు. ఇలాంటి రైల్వే కారిడార్ అందుబాటులోకి వస్తే రష్యా–భారత్ మధ్య సరుకు రవాణాకు కొత్త మార్గం ఏర్పడే అవకాశం ఉంటుంది. సముద్ర రవాణాలో అంతరాయాలు ఏర్పడిన సందర్భాల్లో ప్రత్యామ్నాయ మార్గంగా ఇది ఉపయోగపడవచ్చు. అయితే ఇది ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. మార్గం ఖరారు, నిర్మాణ వ్యయం, దేశాల మధ్య ఒప్పందాలు, భద్రతా అంశాలు వంటి అనేక దశలను దాటాల్సి ఉంటుంది.మొత్తంగా చూస్తే.. సముద్ర వాణిజ్య మార్గాల్లో పెరుగుతున్న భద్రతా సవాళ్లకు ప్రత్యామ్నాయంగా రష్యా భూభాగ రవాణా మార్గాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి హిందూ మహాసముద్రం, అక్కడి నుంచి భారత్తో కనెక్టివిటీ సాధ్యమైతే.. భవిష్యత్తులో రెండు దేశాల వాణిజ్య సంబంధాలకు ఇది కీలకమైన కొత్త మార్గంగా మారే అవకాశం ఉంది.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

## -1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను వెంటనే రద్దు చేయాలి

## -వనపర్తిలో బ్లాక్ డే సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ



**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఆగస్టు 10)**

1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ హక్కుల సాధన సమితి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి రాజీవ్ చౌక్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి రాజ్యాంగ హక్కుల సాధన సమితి వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ గొర్ల కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రతినిధి కొమ్ము చెన్నకేశవులు మాదిగ, కెవిపిఎస్ నాయకులు గంధం భగత్ , సిపిఎం పుట్ట ఆంజనేయులు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3 దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కులకు అడ్డంకిగా ఉందన్నారు. ఈ ఉత్తర్వులను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని మతాలపై కుల వ్యవస్థ ప్రభావం కొనసాగుతోందని, మతం మారినప్పటికీ దళితులపై సామాజిక వివక్ష పూర్తిగా తొలగిపోవడం లేదన్నారు. దళితులు ఏ మతంలో ఉన్నా కుల వివక్షకు గురవుతున్న పరిస్థితిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. సిక్కు, బౌద్ధ దళితుల మాదిరిగా దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలిసిక్కు, బౌద్ధ మతాల్లోని దళితులకు ఎస్సీ హోదా కల్పించిన విధంగానే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. క్రైస్తవ మతంలోకి మారిన ఇతర సామాజిక వర్గాల సామాజిక హోదా పూర్తిగా ?మారనప్పుడు, కేవలం దళితుల హోదానే ఎందుకు మారుతుందని ప్రశ్నించారు. మతం ఆధారంగా దళితుల రాజ్యాంగ హక్కులను నిరాకరించడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని అన్నారు. దళిత క్రైస్తవుల హక్కుల కోసం ఉద్యమం ఉధృతం చేస్తాందళిత క్రైస్తవులు తమ రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో దళిత క్రైస్తవులు, దళిత పాస్టర్లపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. "దళితులు ఏ మతంలో ఉన్నా వారికి గౌరవం, గుర్తింపు, రాజ్యాంగ హక్కులు దక్కాలి. 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తాం" అని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, సీపీఎం, సీపీఐ, డీఎస్పీ, కేఎన్పీఎస్ తదితర ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో

జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ కె.థామస్ బెంజమేన్ ,డేవిడ్ పాస్టర్ ఇమ్మానియేల్ ఎస్సీ. ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు విశ్వం బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ డిఎస్పి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , సిపిఎం జిల్లా అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు సిపిఐ జిల్లా అధ్యక్షులు రమేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ వార్డ్ కౌన్సిలర్ మదన్ , భారత్ సేవా టీం బాల గోవింద్ కె ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వీరపోగు గోవింద్ ఐద్వ అధ్యక్షులు లక్ష్మీ సామాజిక నేత గంధం నాగరాజు యాకోబు విజయకుమార్ ఏ. రంజిత్, పి.భాస్కర్ , ప్రసాద్ , పాస్టర్స్ లాజర్స్ యుగేందర్, వేణు జనార్దన్ ,మనహర్ ,అమర్ ,పాస్టర్ అనిల్ కుమార్,, గోర్ల అనిల్ కుమార్, కె జె ఎస్ సామేలు, గంధం పరంజ్యోతి ,రంగస్వామి మన్మోహన్ రవి , శ్రీను, అజయ్ మాదిగ, చెన్నయ్య మాదిగ, వేదాంత్ , క్రిస్టియన్ పాస్టర్లు, దళిత క్రైస్తవులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక ,రైతు హక్కులపై దాడి

## -కార్పొరేట్ల సేవలో తరిస్తున్న మోదీ ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం సత్య వార్త ఆగష్టు 10**

కార్మిక,రైతుసంఘాల ఆద్వర్యంలో జైల్ భరోకార్మిక ,రైతు వ్యవసాయ కార్మిక హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైనదాడి చేస్తుందని, కార్పొరేట్ల సేవలో తరిస్తూ ప్రజల హక్కుల్ని హరిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డి ఏఐకేఎంఎస్ నాయకులు సురేందర్ ఊక్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విశ్వం శెట్టి పూర్ణచంద్రరావు ఐ ఎన్ టి స జిల్లా కార్యదర్శి జలీల్ ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగాఈ జైలు భరో కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏఐటిసి జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సీతారామయ్య టి యు సి ఐ నాయకులు గోపాల్రావు ఐఎన్టీయూసీ నాయకులు నాగభూషణం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న బొగ్గు బ్లాక్లులు అటవీ సంపద రైలు రోడ్లు ఇలా మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని ఇది దేశ ఆర్థిక వ్యవస్థకే తీవ్ర ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని బిబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు రైతుల పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని కార్మికులకు కనీస వేతనం 26000 అమలు చేయాలని నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడండి లేదంటే మోడీ ప్రభుత్వం గద్దె నుండి దిగిపోండి అంటూ ఆందోళనకారులు పెద్ద




ఎత్తున నినాదాలు చేశారు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు జీడీపీ పెంచుతామని చెప్పిన మోడీ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచారని ధరలను పెంచి ప్రజల జేబుకు చిల్లు పెట్టారని విమర్శించారు సంపద సృష్టికర్తలైన కార్మికులు రైతు వ్యవసాయ కార్మికుల హక్కులను నిరాకరిస్తున్న మోడీ ప్రభుత్వం నిరంకుశ వైఖరిపై క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తి తోటి భవిష్యత్తులోనూ మరిన్ని పోరాటాలను కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్లో వందలాది మంది రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు రహదారిపై బైఠాయించడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది దీంతో పోలీసులు కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులను ప్రజలను అరెస్టు చేసి త్రీటౌన్ మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఎస్ కే యం నాయకులు అమర్లపూడి రాము అవును మధు సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు భుఖ్య రమేష్ దొడ్డ రవి సత్య ఏ ఐ కె ఎస్ నాయకులు కొండబోయి వెంకటేశ్వర్లు కోబల్ కున్సోత్ ధర్మ వీర్ల రమేష్ తిరుపతిరావు వెంకట్రావు తులసి రామ్ఏఐటీయూసీ నాయకులు జమలయ్య ఎస్ కే యం నాయకులు బుర్ర వెంకన్న కల్తీ వెంకటేశ్వర్లు కుమార్ సంజీవ్ ప్రసాద్ ఆదిలక్ష్మి మంగమ్మ ఉమా జ్యోతి లక్ష్మి ఇందిరా పద్మ రజిత తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం

## -కాంగ్రెస్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముశిత స్థానం షబ్బీర్ అలీ

**సత్యవార్త కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని గోపాలస్వామి ఆలయం సమీపంలోని సొసైటీ కార్యాలయంలో కామారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ప్రమాణ శ్రీకరఉత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని వారికి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని కొంత ఆలస్యం కావచ్చు కానీ కార్యకర్తకు అన్యాయం మాత్రం జరగదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు కార్యకర్తలకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ విస్మరించదని శబరి అన్నారు పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు చేసిన కృషి అంతా ఇంత కాదని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకని ఆయన అన్నారు కష్ట కాలంలో పార్టీ జెండాను మోసిన ప్రతి ఒక్కరిని గుర్తించి తగిన గౌరవం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అని తెలిపారు రైతుల సంక్షేమం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు కాంగ్రెస్ అంటేనే రైతులు రైతులు అంటేనే కాంగ్రెస్ అని రైతు ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకమైన చరిత్ర ఉందని రైతులు కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీని ఆయన అన్నారు రైతులకు అవసరమైన సమయాల్లో ప్రభుత్వం అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు అనంతరం పిఎసిఎస్ నూతన చైర్మన్ డైరెక్టర్లకు రైతులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి



సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సహకార సంఘాలు కేవలం రాజకీయ పదవులు కాకుండా రైతుల సంక్షేమానికి పనిచేసే వేదికలుగా మారాలని ఆయన సూచించారు రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో సొసైటీలు కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డి లతోపాటు పాలకవర్గము ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు వారికి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్ మండల అధ్యక్షులు రాజా గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి మాచారెడ్డి మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్గా అర్వపల్లి అఖిల నాగ రమ్య

## -చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ.. ఉన్నత స్థాయికి ఎదిగిన యువతి

## -పిల్లలు పుట్టినప్పుడు కాదు వారు భవిష్యత్తులో అభివృద్ధిలోకి వచ్చినప్పుడే నిజమైన ఆనందం అని నిరూపించిన అర్వపల్లి నగేష్-శ్రీలక్ష్మి




**ఖమ్మం, ఆగస్టు 10, సత్యవార్త**

మామిళ్లగూడెం లో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్- ల కుమార్తె అఖిల నాగరమ్య, చిన్ననాటి నుండే చదువులో ముందుండి,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో, ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తిన, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్లో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో తన చదువును కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేసిన అఖిల నాగ రమ్య, తాజాగా ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించటం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, ఆమెను చదివించిన ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది. "విద్యకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవు" అన్నట్లుగా అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఆవె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, చదివిన పాఠశాల--కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

### తల్లిదండ్రుల ఆనందం

కూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్, శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల నాగ రమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం.. ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

# హర్ ఘర్ తిరంగా జెండా



**సత్యవార్త కామారెడ్డి**

హర్ గర్ తిరంగ జెండా అనే కార్యక్రమాన్ని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారంగా సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు హర్ ఘర్ తిరంగాలో భాగంగా బిజెపి పార్టీ ఆఫీసు పైన జాతీయ జెండా ను ఎగరవేశారు ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు వారి వారి ఇండ్లపైన జాతీయ జెండాను ఎగురవేసి దేశ ఐక్యతను చాటి చెప్పాలని విద్యార్థుల్లో యువకుల్లో దేశభక్తి పెంపొందించుటకై ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు మన ప్రియతమ ప్రధాని మంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారూ ఆయన ఆదేశాను సారమే ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేస్తామన్నారు ఈ కార్యక్రమం ఆగస్టు 10 నుంచి 15 ఆగస్ట్ వరకు జాతీయ జెండాను ఎదురవేయాలని మన దేశం మన జెండా మన గర్వం ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేదం దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పుదాం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి తో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి జిల్లా కౌన్సిల్ సభ్యులు శివ ప్రసాద్ బాన్స్వాడ మున్సిపల్ కౌన్సిలర్ పాశం ఆమని భాస్కర్ రెడ్డి జిల్లా ధార్మిక సెల్ జెయింట్ కన్వీనర్ కులకర్ణి శ్రీనివాస్ రావు గోస్కే పురుషోత్తం హెచ్ లక్ష్మణ్ ప్రదీప్ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పేకాట స్తావరం పై పోలీసుల దాడి

## ఆరుగురు పట్టివేత నగదు, సెల్ఫోన్లు, స్వాధీనం : మక్తల్ ఎస్సై రాజు



**సత్య వార్త.మక్తల్.**


డబ్బులు పందెం గా పెట్టి జూదం ఆడుతున్నారన్న సమాచారంతో దాడి చేసి ఆరుగురు వ్యక్తులను నగదు, సెల్ఫోన్లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం మక్తల్ పోలీస్ స్టేషన్ పర్ధిలోని కల్లం గడ్డ వ్యవసాయ పొలాల ప్రాంతంలో జరిగింది. మక్తల్ ఎస్సై కథనం ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించగా,డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు పట్టుకుని.వారి నుంచి9,630నగదు,5సేల్ ఫోన్లు,పేక ముక్కలు స్వాధీనం చేసుకుని.వెంకటేష్.లాలప్ప.రాము. భీమయ్య,కృష్ణయ్య. రాములు.వీరిపై గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రైవేటు అంబులెన్సలాకు ఆసుపత్రిలోకి అనుమతి లేదు

## ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్

**సత్యవార్త కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేటు అంబులెన్స్ వాహనాలకు అనుమతి లేదని కేవలం ప్రభుత్వ వాహనాలు 108 వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేటు అంబులెన్స నియంత్రణకు చర్యలు తీసుకుంటామని నిబంధనలు ఉల్లంఘించే అంబులెన్స్ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు అత్యవసర సమయాలలో అంబులెన్స్ సేవలు రోగుల ప్రాణాలను కాపాడేందుకు మాత్రమే ఉపయోగపడాలని కమిషన్ల కొరకు కాదన్నారు ఆరోపణలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రైవేటు ఆసుపత్రులకు కమిషన్ల కొరకు తీసుకెళ్లే డ్రైవర్లపై సిబ్బందిపై ప్రత్యేకంగా పెడతామన్నారు మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ఆసుపత్రి ఆర్ఎంఓ సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు ఆసుపత్రికి వచ్చే రోగులు వారి బంధువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా




ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన అన్నారు అదేవిధంగా మరో రెండు మూడు రోజులలో ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్లకు సంబంధించిన మూడు శాంపిల్స్ రిపోర్ట్ వస్తున్నాయని ఆ తర్వాత ఆపరేషన్ థియేటర్ తిరిగి ప్రారంభించి త్వరలోనే కాన్పులు చేయడము ప్రారంభిస్తామన్నారు పేద ప్రజలకు రోగులకు మెరుగైన సేవలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు

Publisher, Printer, Owner Tatikonda Krishna, H.No 2-17-100, JaiBheemnagar, Kollapur Village & Mandal, Mahabubnagar Dist (TS) 509102 Printed at Shiva Sai Printers, H.No 4-10-58, 59 Ramnagar,Mahabubnagar-509001.
Published From H.No 2-17-100, JaiBheemnagar, Kollapur Village & Mandal, Mahabubnagar Dist (TS) Ph:08542-250511,9440752375 e mail satyavartha@rediffmail.com, Editor:Tatikonda Krishna